




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 5 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 320 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఈ నెల 8 నుంచి అసెంబ్లీ సమావేశాలు..



# టీఎస్ కాదు.. టీజీ!

**వాహనాల రిజిస్ట్రేషన్‌లో మార్పునకు చట్టం**
**రాష్ట్ర అధికారిక లోగో, తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖల్లోనూ మార్పులు**
**రాష్ట్ర గీతంగా 'జయజయహే తెలంగాణ'**
**హైకోర్టుకు 100 ఎకరాలు కేటాయింపు**
**మరో 2 గ్యారెంటీలపై అసెంబ్లీలో ప్రకటన**
**కులగణనపై అధికారులతో అధ్యయనం**
**8 నుంచి బడ్జెట్.. క్యాబినెట్ నిర్ణయాలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):**
తెలంగాణ అధికారిక చిహ్నాలను, గుర్తింపును మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అధికారిక లోగో, తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చాలని తీర్మానించింది. వాహనాల రిజిస్ట్రేషన్‌ను ఇకపై టీఎస్ నుంచి టీజీగా మార్చేందుకు చట్టం చేయనున్నది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన క్యాబినెట్ సమావేశం పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఒక వ్యక్తిని గుర్తుకు తెచ్చేలా ఉన్నదని, రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరిక పోకడలు ఉన్నాయని అందుకే వాటిని మార్చాలని నిర్ణయం తీసుకున్నట్టు మంత్రులు చెప్పారు. కవులు, కళాకారులు, మేధావుల అభిప్రాయాలను తీసుకొని తుది రూపు ఇస్తామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాడిన వారు, అనేకసార్లు జైలుకు వెళ్లిన వారికి తెలంగాణ చిహ్నంలో స్థానం కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీలో ఇప్పటివరకు 14.25 కోట్ల మంది మహిళలు జీరో టికెట్‌పై ప్రయాణించారని వెల్లడించారు. త్వరలో తాము అమలుచేయబోమే మరో రెండు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటన చేస్తారని చెప్పారు.

**గ్రూప్స్ ఉద్యోగాల భర్తీకి కసరత్తు**
ఉద్యోగ నియమాకాలకు సంబంధించి వ్యవసాయ శాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం తీసుకున్నామని మంత్రులు చెప్పారు. గ్రూప్ 1, 2, 4 ఉద్యోగాలకు సంబంధించి పూర్తిస్థాయి కసరత్తు చేసిన తర్వాత నిర్ణయిస్తామని చెప్పారు. మెగా డీఎస్సీకి సంబంధించి ఎన్ని ఖాళీలు ఉన్నాయో గుర్తించాలని, పాత డీఎస్సీ కేసులకు సంబంధించిన వివరాలు సేకరించాలని సీఎం ఆదేశించినట్టు తెలిపారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన ఏఈవోల ఖాళీల భర్తీకి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం తమ హయాంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రక్రియ మొదలైందని అన్నారు. ఇక ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో కసరత్తు జరుగుతుందని తెలిపారు. హైకోర్టుకు కేటాయించిన 100 ఎకరాల భూమిపై విద్యార్థులు, మేధావులు చేస్తున్న అభ్యంతరాలు తమ దృష్టికి వచ్చాయని త్వరలో పరిష్కారం చూపుతామని అన్నారు.

**రేపు రాంచీకి సీఎం, డిప్యూటీ సీఎం**
రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో న్యాయయాత్రలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార సోమవారం జార?ండ్ రాజధాని రాంచీకి వెళ్ళనున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో వెళ్లి, సాయంత్రం తిరిగి రానున్నారు.

# మంకీ ఫీవర్ కలకలం..!

**పొరుగు రాష్ట్రంలో 31 మందికి సోకిన కేఎఫ్‌డీ..!**



కర్నాటకలో మంకీ ఫీవర్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఉత్తర కన్నడ జిల్లాలో వేగంగా విస్తరిస్తున్నట్లుగా ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 31 మంది వరకు సోకగా.. ఇందులో 12 మంది ఆసుపత్రిలో చేరారు. మిగతా వారంతా ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగానే ఉందని, ఇంత వరకు ఎలాంటి తీవ్రమైన కేసులు నమోదు కాలేదని అధికారులు పేర్కొన్నారు. మంకీ ఫీవర్ తొలి కేసు జనవరి 16న నమోదైంది. మంకీ ఫీవర్‌ను క్యాసనూర్ ఫారెస్ట్ డిసీజ్ (%ఖఖీణ%) పేరుతోనూ పిలుస్తుంటారు.
ఇది జంతవుల నుంచి మనుషులకు సోకుతుంది. కోతుల్లో కనిపించే పేలు మనుషులను కాటు వేయడం ద్వారా ఇది మనుషులకు సోకుతుంది. మంకీ ఫీవర్ దేశంలోని

# ప్రాజెక్టులపై చర్చ పెట్టు

## అసెంబ్లీలో నీకు దిమ్మతిరిగే సమాధానం చెప్తాం.. రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్

సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర విషయం లేదని.. అందుకే విషయం చిమ్ముతున్నాడని.. ఆయన అతి తెలివిని బంద్ చేయాలంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు హితవు పలికారు. ఎల్‌బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో సిద్దిపేట ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ మాట మీద నిలబడేవాడైతే ఇచ్చిన హామీలు అమలు చేసి ఓటు అడగాలన్నారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా మన ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించ లేదని స్పష్టం చేశారు. కృష్ణా నీటిలో 50శాతం వాటా ఇవ్వాలని, శ్రీశైలాన్ని హైడల్ ప్రాజెక్టుగా గుర్తించాలని, తాగునీటిలో 20శాతం మాత్రమే లెక్కలోకి తీసుకోవాలని షరతు పెట్టామన్నారు.



## మార్చి 17లోపు హామీలు నెరవేర్చకపోతే..

# కాంగ్రెస్‌ని బొందపెడతాం

%ఖ=% ఎ కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వంద రోజులు ఓపిక పడతామని.. మార్చి 17 వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ పార్టీని బొందపెడతామని స్పష్టం చేశారు. ఆదివారం నిర్వహించిన మల్కాజ్‌గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి పట్టం కట్టారని తెలిపారు.
జిల్లాల్లో ఉండే ప్రజలను 420 హామీలతో మోసం చేసి కాంగ్రెస్ నేతలు గద్దెనెక్కారు అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులయ్యిందని.. అప్పుడే కరెంట్ కోతలు స్టార్ట్ అయ్యాయని విమర్శించారు. రైతులకు రైతు బంధు పడలేదని.. ఫ్రీ బస్ వల్ల అడబిడ్డలు కొట్టుకునే పరిస్థితి వచ్చిందని.. ఆరున్నర లక్షల ఆటో డ్రైవర్లు ఆగమైనరని అన్నారు. నోటికొచ్చిన మాటలు అమలుకాని హామీలు చెప్పి అధికారంలోకి వచ్చారని



## కృష్ణా జలాలపై ప్రభుత్వ వైఖరి

# రైతాంగానికి గొడ్డలిపెట్టు

**సీనియర్ నేతలతో కేసీఆర్ భేటీ**
**నేడు తెలంగాణ భవన్‌కు కేసీఆర్**
**కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై నిరసనలకు బీఆర్ఎస్ నిర్ణయం!**
**త్వరలో నల్లగొండలో కేసీఆర్ సభ**



# వ్యక్తిగత దూషణలకు వెళ్లం

**మాజీ ఉప రాష్ట్రపతి మాటను గౌరవిస్తాం**
**ప్రతి పద్మశ్రీ గ్రహీతకు రూ.25 లక్షల సాయం**
**నెలకు రూ.25 వేల పింఛను: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**రాజకీయాల్లో, ప్రజాజీవితంలో విలువలకు కట్టుబడాలి**
**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**
**రాజకీయాల్లో దుర్భాషలు సరికావు**
**పద్మ అవార్డుల సన్మానంలో ప్రముఖ సినీనటుడు చిరంజీవి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):**
'ప్రజాప్రతినిధుల భాషపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చెప్పకనే కొన్ని అంశాలు చెప్పారు. నేను విద్యార్థి దశ నుంచి వారి దృష్టిలో ఉన్నా. అక్కడి నుంచి ఇక్కడిదాక నా రాజకీయ



# టీఎస్ కాదు.. టీజీ!



క్యాబినెట్ నిర్ణయాలు..

8 నుంచిఅసెంబ్లీ సమావేశాలు ప్రారంభం.
మరో రెండు గ్యారెంటీల అమలుకు ఆమోదం. అసెంబ్లీలో ప్రకటించనున్న సీఎం రేవంత్‌రెడ్డి.
వాహనాల రిజిస్ట్రేషన్‌ను టీఎస్ నుంచి టీజీగా మార్పు, త్వరలో చట్టం.
రాష్ట్ర గీతంగా అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'
కుల గణనకు ఆమోదం.
తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖల మార్పు.
తెలంగాణ అధికార చిహ్నం మార్పు.
కొడంగల్‌కు ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు.
రాష్ట్రంలోని 65 ఐటీఐ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా మార్పు. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కోర్సులు.
హైకోర్టుకు వంద ఎకరాల భూమి మంజూరు చేస్తూ ఆమోదం.
ఖైదీలకు క్షమాభిక్షపై న్యాయపరమైన చర్యలు తీసుకునేలా నిర్ణయం

రాష్ట్ర గీతంగా 'జయ జయహే తెలంగాణ'.. రేవంత్ కేబినెట్ ఆమోదం

హైదరాబాద్: రాష్ట్ర అధికారిక గీతంగా 'జయ జయహే తెలంగాణ'కు కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నేడు నిర్వహించిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టాలని, ఈ నెల 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. వాహనాల రిజిస్ట్రేషన్‌లో టీఎస్‌ను టీజీగా మార్చాలని, అలాగే.. తెలంగాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలోనూ మార్పులు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే అయిదు వందలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు విద్యుత్ ఫ్రీ పథకాలపై కూడా క్యాబినేట్ చర్చించింది.. ఈ నెలలో ఈ రెండు పథకాల అమలునకు కార్యచరణకు ఆమోద ముద్ర వేసింది క్యాబినేట్

నిజాం చక్కెర కర్మాగారాల పునరుద్ధరణపై కమిటీతో రేవంత్ చర్చ

రాష్ట్రంలో మూతపడ్డ నిజాం చక్కెర కర్మాగారాల పునరుద్ధరణకు వీలైనంత తొందరగా సమగ్ర నివేదికను అందించాలని ముఖ్యమంత్రి కేబినెట్ సబ్ కమిటీకి సూచించారు. బోధన్, ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించిన పాత బకాయిలు. ఆర్థిక ఇబ్బందులను చర్చించారు. ఆయా ప్రాంతాల్లోని చెరుకు రైతుల అవసరాలు, ఇప్పుడున్న సాధక బాధకాలను సమగ్రంగా చర్చించారు. మూతపడ్డ వాటిని తెరిపించేందుకు ఏమేం చేయాలి, ఏయే మార్గాలను అనుసరించాలో అన్వేషించి తగు సలహాలు సూచనలను అందించాలని రేవంత్ రెడ్డి కమిటీకి సూచించారు. నిర్ణీత గడువు పెట్టుకొని కమిటీ నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా మరోసారి సమావేశమవుదామని సీఎం అన్నారు.

చక్కెర కర్మాగారాల పునరుద్ధరణ కమిటీ ఛైర్మన్ గా ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, శ్రీ రోహిత్ రావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఏ. చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# వ్యక్తిగత దూషణలకు వెళ్లం

ఎదుగుదలను వారు చూస్తున్నారు. వారు అందరికీ చెప్పినట్టుగా భాష, భావం, ప్రజాసమస్యల పరిష్కారం విషయంలో వేదిక మీద ఉన్న మాకందరికీ చెప్పారు. వారి మాటలను గౌరవిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

రాజకీయ నాయకులపై వ్యక్తిగత దూషణలకు వెళ్లనని పరోక్షంగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పద్మశ్రీ అవార్డులు పొందిన ఆరుగురు, పద్మ విభూషన్ పొందిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవిని ఆదివారం శిల్పకళావేదిక సాక్షిగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో పద్మశ్రీ అవార్డులు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల నగదు సాయాన్ని, ఖర్చుల కోసం నెలకు రూ.25 వేల పింఛను ఇస్తున్నట్టు ప్రకటించారు.

తెలుగు భాష, సం స్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని, ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రా వాలని ఆకాక్షించారు. ఈసారి పద్మ అవార్డుల కోసం కేంద్రప్రభుత్వం మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిందని వ్యాఖ్యానించారు. కవులు, కళాకారులు, ప్రతిభావంతులను సన్మాంచుకునే సంప్రదాయం కొనసాగాలని అన్నారు. తన అభిమాన నేత వెంకయ్యనాయుడిని భారత రాష్ట్రపతిగా చూడాలని సీఎం ఆకాంక్షించారు.

%ఝుఌమ్ఝు ాఘుతీఌం ఝుఅమ్ఝుఝుఎ
ఝుఌమ్ఝు ాఘుతీఌం ఝుఅమ్ఝుఝుఎ

%వ్యక్తిగత విమర్శలు సరికావు

ప్రస్తుత రాజకీయాల్లో విలువలు తగ్గిపోతున్నాయని, నిత్యం దుర్భాషలు పెరిగిపోతున్నాయని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో వెంకయ్యనాయడుతో సహా ఎందరో రాజకీయ మేధావులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. రాజకీయాల్లో మాట పడటం, మాట లు అనడం మంచి పద్ధతి కాదని తెలిపారు. రాజకీయ విమర్శలు నచ్చుతాయి కానీ, వ్యక్తిగత విమర్శలు ఎప్పటికీ నప్పవని వెల్లడించారు. తాను చూసిన రియల్ స్టేట్స్‌మెన్ ఇన్ పాలిటిక్స్ అంటూ వెంకయ్యనాయుడి రాజకీయ ప్రస్థానాన్ని కొనియాడారు.

తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డు ఇస్తామని ప్రకటించటం, వాటిని ప్రజాగాయకుడు గద్దర్ పేరున ఇస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నట్టు పేర్కొన్నారు. యాదగిరిగుట్ట ఆలయశిల్పి స్థపతివేలు ఆనందాచారి మా ట్లాడుతూ.. యాదగిరిగుట్ట ఆలయం గురించి ప్రపంచం గొప్పగా చెప్పుకుంటున్నదని, రెండో తిరుపతిగా పేరొందిందని ఆనందం వ్యక్తం చేశా రు.

కాగా, పద్మశ్రీ గ్రహీతలు ఆనందాచారి, తం త్రివాద్య కళాకారుడు దాసరి కొండప్ప, హరికథాగాయని ఉమామహేశ్వరి, చిందు, యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, బంజారా భాష లోకి భగవద్గీతను తర్జుమా చేసిన కళాకారుడు కేతావత్ సోమ్‌లాల్, గ్రంథాలయ వ్యవస్థాపకుడు కూరెళ్ల విఠాలాచార్యను ఘనంగా సన్మానించిన సీఎం.. రూ.25 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

రాజకీయాలంటే దూషణలు కాదు

ప్రస్తుతం రాజకీయాల్లో ఒకరినొకరు తిట్టుకోవడంతోనే సరిపోతున్నదని, ప్రజాజీవితంలో ఉన్నవారు విలువలు, ప్రమాణాలు పాటించాలని మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ వెంకయ్యనాయుడు సూ చించారు. అసెంబ్లీ సమావేశాలు గలాటాలకు కేంద్రంగా మారాయని చెప్పారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు మంచి ప్ర వర్తనతో ఉండాలని సూచించారు.

ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా, బూతులు తిట్టుకోకుండా పాలనపై దృష్టిపెట్టాలని తెలిపారు. బూతులు తిట్టేవారికి పోలింగ్ బూత్‌లలోనే సమాధానం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగు కళామతల్లికి రెండు కండ్లు ఎన్టీఆర్, ఏఎన్నార్ అయితే.. మూడో క న్ను మెగాస్టార్ చిరంజీవి అని ఈ సందర్భంగా ఆయన సేవ, కళను కొనియాడారు.

# బీజేపీలో చేరాలని ఒత్తిళ్లు!

## చేరితే ఇబ్బంది పెట్టబోరట
## కేసులు పెట్టకుండా వదిలేస్తారట
## కానీ వాళ్లకు తలొంచే ప్రసక్తే లేదు
## ఎప్పటికీ బీజేపీలో చేరేది లేదు
## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: బీజేపీలో చేరితో నన్ను ఇబ్బంది పెట్టబోమని కమలం పార్టీ నాయకులు తనకు ఆహ్వానం పలికారని, కానీ తాను నిర్ద్వంద్వంగా తిరస్కరించానని ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. 'వారు (బీజేపీ) ఏం చేయాలనుకుంటే చేసుకోనీ.. ఏమీ కాదు. నేను వారికి లొంగే ప్రశ్నే లేదు' అని స్పష్టంచేశారు. ఢిల్లీలో రోహిణిలో ఆదివారం ఓ పాఠశాల భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు.

ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ నేతలు ఫిరాయింపులకు ప్రోత్సహించారంటూ చేసిన ఆరోపణలపై పోలీసులు కేజ్రీవాల్‌కు, మంత్రి ఆతిశీకి నోటీసులు ఇచ్చారు. వారు చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలను మూడు రోజుల్లోగా అందజేయాలని చెప్పారు. దీనిపై కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. తాము స్కూళ్లు, దవాఖానలు, క్లినిక్‌లు, రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని, ఇది తప్పా? అని ప్రశ్నించారు.

ఒక్కో ఎమ్మెల్యేకు 25 కోట్లు, వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇస్తామంటూ బీజేపీ నేతలు ఆప్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేశారని కేజ్రీవాల్ గత నెల 27న ఆరోపించారు. ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడం శిక్షించదగిన నేరం కాబట్టి, మీ దగ్గరున్న సమాచారాన్ని ఈ నెల 5లోగా అందజేయండి అని కోరుతూ ఢిల్లీ పోలీసులు కేజ్రీవాల్‌కు నోటీసులిచ్చారు.

నేను జైలుకు పోయినా అభివృద్ధి ఆగదు

తనను జైలుకు పంపినా ప్రజల కోసం తాము చేపట్టిన అభివృద్ధి పనులు ఆగబోవని కేజ్రీవాల్ స్పష్టంచేశారు. స్కూళ్లు కట్టినందుకే సిసోడియాను జైలులో పెట్టారని చెప్పారు. మొహల్లా దవాఖానలు కట్టినందుకే సత్యేందర్ జైన్‌ను జైలులో పెట్టారని ఆరోపించారు. కేజ్రీవాల్‌ను కూడా జైలులో పెట్టినా అభివృద్ధి పనులు ఆగబోవని స్పష్టం చేశారు.



# ఈ నెల 8 నుంచి అసెంబ్లీ సమావేశాలు..

కేబినెట్ భేటీలో మరో రెండు గ్యారెంటీలకు ఆమోదం..!

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ ఆదివారం సమావేశమైంది. ఈ సందర్భంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలతో పాటు పలు పథకాలపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఈ సారి అసెంబ్లీలో ప్రభుత్వం ఓట్ ఆన్ బడ్జెట్‌ను తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నది. మరో రెండు గ్యారంటీలకు సైతం ఈ సందర్భంగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 200 యూనిట్ల ఉచిత కరెంటుకు ఆమోదం తెలిపింది.

# ప్రాజెక్టులపై చర్చ పెట్టు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే ప్రాజెక్టులను అప్పగించి సంతకం పెట్టిందని.. రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిందన్నారు. రేవంత్ దగ్గర విషయం లేదు కనుకే విషం చిమ్ముతున్నాడన్నారని ఆరోపించారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పాలని బిల్లు పెట్టి పాస్ చేసింది కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. బిల్లును తయారు చేసింది మీ జైపాల్ రెడ్డి, జైరాం రమేశ్ కాదా? అని నిలదీశారు. రేవంత్‌కు ఆలోచన లేక, అర్థం కాక ఆగమాగమై చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి నీటి సమస్యలను తీసుకొస్తున్నాడని.. హైదరాబాద్‌కు మంచినీటి సమస్య వస్తుందని హెచ్చరించారు.

ప్రాజెక్టులకు బోర్డుకు అప్పగిస్తే ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్‌కు సాగునీరు, తాగునీటికి సమస్య వస్తుందన్నారు. పోతిరెడ్డిపాడుపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదన్నారు. ఆనాడు టీడీపీలో ఉన్న రేవంత్ పోతిరెడ్డిపాడుపై స్పందించలేదని.. పెదవులు మూతపడ్డాయి అంటూ విమర్శించారు. రేవంత్ నీ వీపు చూసుకుని మాట్లాడాలన్నారు. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో గట్టిగా పోరాడింది బీఆర్ఎస్సేనన్నారు. పోతిరెడ్డిపాడుకు బొక్క కొట్టి నీళ్లు తీసుకెళ్తుంటే అసెంబ్లీని 30 రోజులు స్తంభింపజేశామంటూ గుర్తు చేశారు. ఒక ఏడాదికే మంత్రి పదవులను గడ్డిపోచల్లా మీ ముఖాన విసిరేసిన చరిత్ర మాదన్నారు. సూర్యుడి మీద ఉమ్మేస్తే నీ పైనే పడుతుంది రేవంత్‌రెడ్డి అన్నారు.

సబ్జెక్ట్ లేక చవకబారు మాటలు మాట్లాడుతున్నావని.. నీ మాటలు టీవీలో చూస్తే పిల్లలు అసహ్యించుకుంటారన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని వెంకయ్య నాయుడు ఉదయం రేవంత్‌కు చెప్పారని.. రేవంత్ మధ్యాహ్నం చిల్లర మాటలు, అసభ్యపు మాటలు మాట్లాడారన్నారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ పెట్టు, నీకు దిమ్మతిరిగే సమాధానం చెప్తాం బిడ్డా అంటూ సవాల్ విసిరారు. మేం గతంలో చర్చకు పెడితే ప్రిపేర్ కాలేదని కాంగ్రెస్ తప్పించుకుందని.. మేం అలా కాదు, ధైర్యంగా చర్చకు వస్తామన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడుతున్నారో ఇప్పుడూ అలాగే మాట్లాడుతున్నారంటూ విమర్శించారు. రైతుబంధు, పింఛన్ పెంపు, ఉచిత కరెంట్, రుణమాఫీ హామీలపై మాట తప్పింది మీరు కాదా? అంటూ నిలదీశారు. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానాన్ని మనం తప్పకుండా గెలవాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడాలంటే ఎంపీ ఎన్నికల్లో విజయం పాధించాలన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటాలని.. పట్టుదలతో పనిచేయాలన్నారు.

## కృష్ణా జలాలపై ప్రభుత్వ వైఖరి

# రైతాంగానికి గొడ్డలిపెట్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):

కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని బీఆర్ఎస్ వ్యతిరేకించింది. ఆదివారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన నివాసంలో పార్టీ సీనియర్ నేతలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులకు గొడ్డలిపెట్టులా మారిందని బీఆర్ఎస్ విమర్శించింది. సాగర్, శ్రీశైలం సహా కృష్ణా నది మీద ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడం వంటి రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ రైతు వ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తదితర ముఖ్య నేతలు, కృష్ణా బేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, అందుబాటులో ఉన్న నేతలు పాల్గొన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ సీనియర్ నేతలు సోమవారం మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉందని, అలాగే మంగళవారం కేసీఆర్ తెలంగాణ భవన్‌కు రానున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. అదే రోజు కృష్ణా నదీ పరివాహక జిల్లాల ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశమవుతారని ఆ వర్గాలు వెల్లడించాయి. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో భవిష్యత్తులో సాగు, తాగునీటికి సంకట పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ప్రజల్లోకి వెళ్లాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగింతపై పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాలని భావిస్తున్నారు. నల్లగొండ వేదికగా ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో త్వరలో నిరసన సభ చేపట్టాలని నిర్ణయించారు. ఈ సభ ద్వారా సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టాలని, తమ వైఖరిని ప్రజల ముందుంచాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

## మార్చి 17లోపు హామీలు నెరవేర్చకపోతే..

# కాంగ్రెస్‌ని బొందపెడతాం

విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్నారు ఇంకా చేయలేదని మండిపడ్డారు. కోటి 57 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ఎప్పుడు వస్తుందని చూస్తున్నారని.. తాము కూడా 100 రోజులు ఓపిక పడతామని డెడ్‌లైన్ చెప్పారు. మార్చి 17 వరకు హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ పార్టీని బొందపెడుతామని స్పష్టం చేశారు. తిట్ల పురాణం బంద్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి పిలుపునిచ్చారు. 100 రోజుల తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లలేరని.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలు తిరగబడుతారని తెలిపారు.

కేంద్రంలో కాంగ్రెస్ వస్తే మేం నెరవేర్చుతామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఆ మాట ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదని కేటీఆర్ ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ సీటు బీఆర్ఎస్ పార్టీ గెలవాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో గులాబీ జెండా ఉంటేనే మన ఎంపీలు గెలిస్తేనే మన రాష్ట్ర సమస్యలు మాట్లాడుతారని స్పష్టం చేశారు. మన అధినేత కేసీఆర్ ఎంపీగా ఎవరికి అవకాశం ఇచ్చిన భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలను కాపాడుకుంటామని.. వారికి పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## మంకీ ఫీవర్

# కలకలం..!

కర్నాటక, మహారాష్ట్ గోవాలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. మంకీ ఫీవర్ కొన్ని పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు. కేడీఎఫ్‌తో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంకీ ఫీవర్‌తో ఒక్కసారిగా ఆకస్మికంగా జ్వరం, తీవ్రమైన కండరాల నొప్పి, అలసట తదితర లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు పేర్కొన్నారు.వ్యాధి తీవ్రత పెరుగుతున్న సమయంలో వాంతులు, విరేచనాలు తదితర సమస్యలుంటాయని తెలిపారు. మంకీ ఫీవర్ తీవ్రమైన సందర్భాల్లో ముక్కు నుంచి రక్తస్రావం, చిగుళ్ల నుంచి రక్తస్రావం జరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెప్పారు. కొందరు వ్యక్తుల్లో వణుకు, అసాధారణంగా నడక, మానసిక గందరగోళం, కొత్తగా నాడీ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. మంకీ ఫీవర్ బారినపడిన సమయంలో లక్షణాలు ముందుగానే గుర్తించి సరైన చికిత్స సరైన చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, ఈ కేఎఫ్‌డీకి నిర్దిష్టంగా చికిత్స ఏమీ లేదు.

అయితే లక్షణాలను గుర్తించడం ద్వారా సంబంధిత సమస్యల ప్రమాదాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. మంకీ ఫీవర్ నుంచి తమను తాము రక్షించుకోవడం చాలా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు సూచించారు. కేఎఫ్‌డీకి వ్యాక్సిన్లు అందుబాటులో ఉండగా.. ఇవి ఇన్ఫెక్షన్‌ను నిరోధించడంలో సహాయపడతాయని వైద్య నిపుణులు పేర్కొన్నారు. మంకీ ఫీవర్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే వ్యక్తులంతా పేల బారినపడకుండా ఉండేందుకు ఒంటిని కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# రారండోయ్ వేడుక చూద్దాం.

పొంగులేటి ఇంట మరో వివాహ వేడుక.

ఈనెల 18న ప్రసాద్ రెడ్డి తనయుని రిసెప్షన్ మహోత్సవం.

కల్లూరు మండలం నారాయణపురంలో భారీ సెట్టింగ్ తో ముమ్మర ఏర్పాట్లు.





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 4 / అక్షరం న్యూస్ :/**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట మరో వివాహ వేడుకకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహం ఈనెల 14న దుబాయ్ లో జరగనుంది. వివాహానంతరం రిసెప్షన్ వేడుకను ఈనెల 18న కల్లూరు మండల నారాయణపురంలో నిర్వహించేందుకు భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఎస్ఆర్ హెరీమ్స్ అధినేత శ్రీనివాస రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో ప్రజానీకం తరలి వచ్చే అవకాశం ఉన్నందుకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించి తమ ఆతిథ్యాన్ని స్వీకరించాలని పొంగులేటి ప్రసాద్ రెడ్డి కోరుతున్నారు.

# 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ ఆధ్వర్యంలో ఘనంగా తుమ్మల యుగేందర్ జన్మదిన వేడుకలు.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్ :/**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ జన్మదిన వేడుకలను ఆదివారం మదర్ తెరిసా అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. అనాధాశ్రమంలో ముందుగా తుమ్మల యుగంధర్ కేక్ కట్ చేశారు. అనంతరం జగన్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గెలుపులో యుగేందర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యుగేందర్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని నిండు ఆయురారోగ్యాలతో ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు రఘునాధపాలెం మండలం మాజీ సర్పంచులు బాతుల సుధాకర్ దేవ్ సింగ్ నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు తాత రఘురాం కొటేష్ నాయక్ యాదల చంద్రం ఎర్రగర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సీవో ఓ ప్రవేశపరీక్ష.


**ఖమ్మం రీజియన్ లో 9667 గాను 9351 మంది హాజరు.**

**పరీక్షలు పర్యవేక్షించిన అధికారులు.**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్ :/**

ఎస్సీ సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయలసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీఈఓ ) జూనియర్ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న 2024- 25 విద్యా సంవత్సరంలో సీఈవో కళాశాలలో ఎంపీసీ బైపీసీ ఎంఈసి సీఈసీ కోర్సుల్లో విద్యనభ్యసించేందుకు మాత్రమే ప్రవేశం కల్పించనున్నారు

ఈ ప్రవేశ పరీక్షలు జిల్లా పరిధిలో 26 కేంద్రాలకులో ఈ పరీక్షను అధికారులునిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షలు రాసేందుకు 9667 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 9351 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు హాజరు కాగా 316 మంది గైరు హాజరయ్యారు. ఎస్సీ గురుకుల జాయింట్ సెక్రెటరీ శారద ఖమ్మం రీజియన్ కోఆర్డినేటర్ ప్రతిష లు రీజియన్ లోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించారు.



# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

**సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 4 /అక్షరం న్యూస్:/**

గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్ట రాగమయి అన్నారు. సత్తుపల్లి మండల పరిధిలోని రేచర్ల గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన 96 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ ని తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. సత్తుపల్లిని అభివృద్ధి పథంలో నడుపుతామని అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ సొసైటీ చైర్మన్ భీమిరెడ్డి నరసింహారావు సుబ్బారెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 4 /అక్షరం న్యూస్ :/**

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివారం మేడారంలో సమ్మక్క సారలమ్మ ను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కారేపల్లి మండల నాయకులతో కలిసి మేడారం వెళ్లిన ఎమ్మెల్యే అమ్మవారికి బంగారం సమర్పించారు. నియోజకవర్గ ప్రజలు చల్లగా దీవించాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలు అనుగుణంగా పనిచేస్తుందిఅని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లతో పాటు అదనంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయనుందని తెలిపారు . మేడారం వెళ్లిన వారిలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పగడాల మంజుల నాయకులు రామ్మూర్తి స్వర్ణనరేందర్ బద్రు నాయక్ వెంకటేశ్వర్లు జగన్నాథం రవి బాలు రాజా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

**- హాజరైన మాజీశాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్**




**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ హాజరై వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కరీంనగర్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న బోయినపల్లి వినోద్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న నిర్లక్ష్యం అమలు కాని పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

అలాగే వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రస్తుత హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ కి అవకాశం కల్పించాలనీ బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వాన్ని కోరుతూ హుస్నాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలను నిలబెట్టాలి

**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ పట్టణంలోని గిరిజన విద్యార్థుల వసతి గృహాలను ఆదివారం రోజున సీఐ కిరణ్ సందర్శించారు. హాస్టల్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ చెడు అలవాట్లకు, వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసుకోవద్దని సీఐ కిరణ్ విద్యార్థులకు సూచించారు. వయసు ప్రభావంతో క్షణికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని పేర్కొన్నారు. క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని అలవర్చుకొని, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలను ఆకాంక్షలను నిలబెట్టేలా వ్యవహరించాలని విద్యార్థులకు తెలిపారు. ధూమపానం, మద్యపానం, గంజాయి వంటి వాటికి అలవాటు కాకుండా దూరంగా ఉండాలని, గంజాయి లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కంటబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



# నాలుగో తరగతి ఉద్యోగుల సమితిఅధ్యక్షులుగా ఎన్నికైన వీరయ్యను సన్మానించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు సమితి యూనిట్ అధ్యక్షులుగా తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీ హెచ్. వీరయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆదివారం రాత్రి తల్లాడ ఎంపీపీ

దొడ్డా శ్రీనివాసరావు శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లాడ మండలానికి అధ్యక్ష పదవి రావటం సంతోషకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దూపాటి భద్ర రాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మారెళ్ళ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.


# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 4(అక్షరం న్యూస్):**

ముల్కనూర్ ఉన్నత పాఠశాలలో 1996-97 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండలంలోని ముల్కనూర్ లో ఆదివారం సందడిగా సాగింది. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డ సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కలుసుకుని చిన్ననాటి బాల్యస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు..పలకరింపుల తో సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఆనాటి గురువులకు పాదపూజ చేసి సన్మానించారు. ఈ అపురూప క్షణాలను సెల్‌ఫోన్ లలో బంధించారు.గురువుల ఆశీస్సులు తీసుకున్నారు. అప్పట్లో జరిగిన సన్నివేశాలను గుర్తు చేస్తూ నేమరు వేసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో స్థిరపడి ఉన్నామని దీనికి కారణం ఆరోజుల్లో గురువులు నేర్పిన క్రమశిక్షణే అని కొనియాడారు.అనంతరం ఆత్మీయ విందు ఆరగించారు.

# పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు యూనిట్ సంఘం అధ్యక్షులుగా వీరయ్య..





**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు సమితి యూనిట్ ఆదివారం కల్లూరు, ఏన్కూరు ,తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, ఆరు మండలాలలో పనిచేయుచున్న పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కల్లూరు సమితి ఎన్నికలు ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి తుపాకుల కాశయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కల్లూరు సమితి అధ్యక్షులుగా సిహెచ్. వీరయ్య,పి ఖాదర్ బాబు వేంసూర్ ఉపాధ్యక్షులు సోలం శ్రీరామ్ నరేష్ దొర, సత్తుపల్లి కార్యదర్శి భూక్య ప్రవీణ్ కుమార్, ఏన్కూర్ సంయుక్త కార్యదర్శి షేక్. లాల్, జెడ్పీఎస్ఎస్ తల్లాడ కోశాధికారి వై, శ్రీనివాసరావు కల్లూరు కోఆప్షన్ సభ్యులు షేక్. హుస్సేన్, పెనుబల్లి ఆప్షన్ సభ్యులు 2 ఎం లక్ష్మి జడ్.పి.ఎస్ చింతగూడెం గౌరవ అధ్యక్షులుగా దస్తగిరి, తల్లాడ మహిళా అధ్యక్షురాలు పి శైలజ తల్లాడ మహిళా కార్యదర్శి కృష్ణవేణి లంకపల్లి కార్యాలయ కార్యదర్శి అశ్వక్ చంద్రుపట్ల, కల్లూరు సమితి యూనిట్ పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

# సింగరేణిలో రాజకీయజోక్యాన్ని ప్రోత్సహిస్తుంది యాజమాన్యమే వర్కర్స్ యూనియన్ నేత వట్టికొండ మల్లికార్జున్ రావు

**కొత్తగూడెం పిబ్రవరి 04 (అక్షరం న్యూస్)**

గత ప్రభుత్వ హయాంలో రాజకీయజోక్యాన్ని అరికట్టకుండా ప్రోత్సహించిన యాజమాన్యం ప్రస్తుత ప్రభుత్వానికి కూడా ఊడిగం చేసి మెప్పు పొందే ప్రయత్నాలు ప్రారంభించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ రావు ఆరోపించారు. చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఏరియా బ్రాంచి కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న వారసత్వ ఉద్యోగాలతోపాటు ఒక్క రోజు విధులు నిర్వహించి నిలిపివేయబడిన జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ గ్రేడ్-2 అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించిందని, వారసత్వ ఉద్యోగాలు, క్లరికల్ ఉద్యోగాల సమస్యపై పలుమార్లు ఆందోలనలు నిర్వహించడంతోపాటు యాజమాన్యంతో చర్చలు జరిపి ఒప్పంచామన్నారు. ఈ ఒప్పందం మేరకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల సమక్షంలో 600మందికిపైగా వారసులు, క్లర్కులకు ఉద్యోగాల నియామక ప్రతాలు అందించాల్సిన యాజమాన్యం అందుకు భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఈ నియామక పత్రాలు ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా అందించేందుకు నిర్ణయం తీసుకోవడం సరైందికాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మితిమీరిన రాజకీయ జోక్యం, దోపిడి వల్ల సింగరేణి సంస్థ దివాలా స్థాయికి చేరిందని, అదే తప్పదం ప్రస్తుతం జరుగుతోందని, దీన్ని కార్మికవర్గం కండించాలని కోరారు. ప్రభుత్వ పెద్దలతో నియామకపత్రాలు అందించాలనే ఆలోచనను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక శాఖ తక్షణమే గుర్తింపు, ప్రాతినిధ్య ధృవీకరణ పత్రాలు యూనియన్లకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జి.వీరస్వామి, జె. గట్టయ్య, కె.రాములు, మురాద్, హుమాయున్, సందెబోయిన శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ఆపే సంస్కృతి నీదే..

**మీ తప్పుడు వ్యాఖ్యలకు ఎక్కడకైనా చర్చకు సిద్ధం..**
**మాజీ ఎమ్మెల్యే సండ్రపై మండల కాంగ్రెస్ నాయకులు సవాల్..**

ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)

అక్కడ మాటలు ఇక్కడా.. ఇక్కడ మాటలు అక్కడ చెప్పి అభివృద్ధి పనులను ఆపే సంస్కృతి నీది అని, మా ఎమ్మెల్యే కడిగిన ముత్యం లాంటి వారని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్రపై విరుచుకుపడ్డారు. ఆదివారం తల్లాడలో కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మూకర ప్రసాదు, అన్యం కోటిరెడ్డి, బానోతు బాలాజీ నాయక్ మాట్లాడారు. తాను మంజూరు చేసిన పనులను ప్రస్తుత ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆపారని మాట్లాడటం సండ్ర దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. గతంలో నువ్వే అనేక అభివృద్ధి పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలు నియోజకవర్గానికి మంజూరు చేస్తే వాటిని ఒక్కటి కూడా ఉపయోగించుకోకుండా ఆపారని గుర్తు చేశారు. నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ సర్పంచ్ లను ఎంతగా ఇబ్బందులకు గురిచేశావో వేరే చెప్పనక్కలేదన్నారు. అధికార పార్టీ సర్పంచులకే పెద్దపేట వేసావని, మిగతా ఎవరిని పట్టించుకోలేదన్నారు. ఇటువంటి గుంటనక్కల సంస్కృతి మీది అని, మా ఎమ్మెల్యే రాగమయి కడిగిన ముత్యం లాంటివారన్నారు. మీ వ్యాఖ్యలకు కట్టుబడి ఉండి ఎక్కడకైనా చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. వాటిని నిరూపించకపోతే ముక్కుని నేలకు రాయాలని అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయి మతిభ్రమించి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని, మరోసారి ప్రస్తుత ఎమ్మెల్యే పై అవాకులు చావాకులు



పేలితే ఊరుకోమని ఘాటుగా హెచ్చరించారు ఈ కార్యక్రమం ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కరరావు, పోలా నాగేశ్వరరావు, కటికి కిరణ్ కుమార్, మారెళ్ళ మల్లికార్జునరావు, అనుమోలు కృష్ణ, ఎర్రి కృష్ణారావు, బండి బాలసౌరి నరుకుల్ల శ్రీనివాసరావు, వెంకట్రామిరెడ్డి, రావుల గోపి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ పోటీ పరీక్ష ...







ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు గానూ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నామని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులుతుమ్మ అమరేష్, ఖమ్మం జిల్లా కో-ఆర్డినేటర్ దాసరి రమేష్ లు అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో గల గాయత్రి డిగ్రీ కళాశాలలో మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్, ఖమ్మం జిల్లా కో-ఆర్డినేటర్ దాసరి రమేష్ లు మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలుగు తీయడమే కాకుండా పోటీ పరీక్షలకు ఈ అనుభవము ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఖమ్మంలో జరిగిన
ఈ పరీక్షలకు సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుండి 874 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీ పరీక్షల నిర్వాహణ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ సభ్యులు చందావత్ మోహన్, బానోత్ ప్రసాద్, కమలాకర్, సైదా, నునావత్ సురేష్, కమలాకర్, మానస, రజిని, కవితలు విజయవంతగా నిర్వహించారన్నారు. పరీక్షల నిర్వహణకు వేదికను ఇచ్చి, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించిన గాయత్రి డిగ్రీ కాలేజీ చైర్మన్ సునీల్, వండర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ శశిధర్ రెడ్డిలకు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మొబైల్ మైకం.. కండ్లకు శాపం..

**సెల్‌ఫోన్ బానిసల్లో 11-18 ఏండ్ల మధ్యవారే అధికం**
**దెబ్బతింటున్న మానవ సంబంధాలు**
**మందగిస్తున్న మెదడు, వెన్నెముక**

హైదరాబాద్, ఫిబ్రవరి 4 నేటి సమాజంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ స్మార్ట్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారు. ముఖ్యంగా పిల్లలు ప్రతి దానికీ మారాం చేయడం.. వారికి తల్లిదండ్రులు మొబైల్ ఫోన్లు ఇచ్చి బుజ్జగించడం నిత్యకృత్యంగా మారింది.

ఏ ఇంట్లో చూసినా పసిపిల్లలు మొదలుకొని పదేండ్ల పిల్లల వరకు మొబైల్ ఇవ్వకపోతే ముద్ద ముట్టడం లేదు. కానీ, ఇది మంచి పద్ధతి కాదని 'వన్ లైఫ్' స్వచ్ఛంద సంస్థ స్పష్టం చేసింది. సమాజంలో ఎక్కువగా 11-18 ఏండ్ల వయస్కులు ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు బానిసలుగా మారుతున్నట్టు వెల్లడించింది. అతిగా మొబైల్ మైకంలో పడితే కండ్లకు లేని సమస్యలను కొనితెచ్చుకున్నట్టేనని హెచ్చరించింది. తల్లిదండ్రులు చిన్న చిన్న చిట్కాలతో చిన్నారులను మొబైల్ నుంచి దూరం చేయాలని సూచించింది.

దూరం చేద్దామిలా..
రెండేండ్ల లోపు చిన్నారులకు ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర గ్యాడ్జెట్లు ఇవ్వకూడదు. వారు తల్లిదండ్రులు లేదా తోబుట్టువుల సంరక్షణలోనే ఉండాలి. 5-17 ఏండ్లలోపు పిల్లలు రోజులో 2 గంటలకు మించి ఫోన్ ఉపయోగించకుండా చూడాలి. మొబైల్ ఫోన్లకు అతుక్కుపోయిన పిల్లలపై తల్లిదండ్రులు కేకలు వేయడం, అరవడం సమస్యకు పరిష్కారం కాదు. ముందు వారికి సెల్‌ఫోన్‌ను దూరం చేయడంపై దృష్టి సారించాలి.


అందులో భాగంగా ఇంట్లో పిల్లలతో చిన్నపాటి చర్చలు, ఇతర కార్యక్రమాలు చేపట్టాలి. వారు ఆటలకు అంకితమయ్యేలా చూడాలి. కొత్త అభిరుచులను అలవాటు చేయాలి. వారిలోని సృజనాత్మక ఆలోచనలను వెలికితీసి, వాటికి కార్యరూపమిచ్చేలా ప్రోత్సహించాలి. పడుకునే ముందు పిల్లలకు ఫోన్లు ఇవ్వరాదు. వారంలో ఒక రోజు ఫోన్ లేకుండా తినే రోజుగా (నో ఫోన్‌డేగా) పాటించాలి. స్టడీ అవర్స్‌లో సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి. రంగులు వేయడం, పెయింటింగ్, చెట్లు ఎక్కడం, సైక్లింగ్, గార్డెనింగ్, పార్కులకు తీసుకెళ్లడం, ఫ్రెండ్స్‌తో నిత్యం కలవడం, సైన్స్ ప్రయోగాలు నిర్వహించడం ద్వారా ఫోన్ల వాడకాన్ని తగ్గించవచ్చు.

అనర్థాలు అనేకం



అతిగా ఫోన్లు వీక్షించడం వల్ల దృష్టి లోపాలు తలెత్తుతాయి. కంటిచూపు మందగిస్తుంది. మానసికంగా బలహీనపరుస్తుంది. అతిగా స్పందించే తత్వాన్ని పెంచుతుంది.
ఫోన్లకు అతుక్కుపోవడం వల్ల మానవ సంబంధాలు దెబ్బతింటాయి. సామాజిక నైపుణ్యాలపైనా దుష్ప్రభావం పడుతుంది.
చదువు మందగిస్తుంది. దూకుడు స్వభావం పెరుగుతుంది.
చిరాకు, మానసిక స్థితిలో మార్పులు, నిద్రలేమి, తలనొప్పి, నిరాశ, ఆందోళన తదితర సమస్యలు వ్యసనాలకు దారితీస్తాయి.
స్క్రీన్ టైమ్ అధికమైతే కండ్లతోపాటు వెన్నుపూస, మెదడు పనితీరు మందిగిస్తుంది.
మొబైల్ స్క్రీన్ నుంచి వెలువడే నీలి రంగు కాంతి మెదడులో మెలటోనిన్‌ను ఉత్పత్తిని నిరోధిస్తుంది. దీంతో మెదడు నిద్రపోతుంది. ఇది ఏకాగ్రతను దెబ్బతీస్తుంది.
పిల్లలున్నదే డిజిటల్ ప్రపంచంలో
నేటి తరం పిల్లలు డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్నారు. మొబైల్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు వారి జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఎలక్ట్రానిక్ ఉపకరణాల వినియోగంతో చిన్నారుల కండ్లు, మెదడు పనితీరు దెబ్బతింటున్నది. దీంతో ఒబేసిటీ (ఊబకాయం), నిద్రలేమి, మానసిక సమస్యలు తలెత్తి చదువుల్లో వెనకబడుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలపై అరిస్తే లాభముండదు. ఆలోచనలకు పదునుపెట్టి వారి నుంచి స్మార్ట్‌ఫోన్లను దూరంచేయాలి. ఇతర అలవాట్ల పట్ల ఆకర్షితులయ్యేలా ప్రోత్సహించాలి.

# రూ. 11,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన..



అసోం లో మొత్తం రూ.11,600 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ(%ఖుతీవఅఎతీఖు ఎశీఎఱ%) ఆదివారం శంకుస్థాపన చేశారు. గౌహతి ఖానాపరాలోని వెటర్నరీ కళాశాల మైదానంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ ప్రాజెక్టులన్నీ అసోం సహా మిగిలిన ఈశాన్య ప్రాంతాలు, ఆగ్నేయాసియా దేశాలతో కనెక్టివిటీని పెంచుతాయని ప్రధాని అన్నారు. ఇవి పర్యాటక రంగంలో మరింత ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి, క్రీడా ప్రతిభను పెంచుతాయని చెప్పారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో వైద్య విద్య, ఆరోగ్య సంరక్షణను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు.

## నార్సింగ్‌లో కలకలం
## కారులో మృతదేహం



హైదరాబాద్ మణికొండ లోని ఓ కారులో ఓ వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మారుతి కారులో మృతదేహాన్ని గుర్తించారు స్థానికులు. ఈ తరుణంలోనే%ూ%డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు స్థానికులు.దీంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుంది నార్సింగ్ పోలీసులు, క్లూస్ టీమ్. ఇక కారులో మృతదేహం వెలికితీశారు పోలీసులు. అనంతరం ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఇది హత్యా లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. చనిపోయిన వ్యక్తి ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాడు ? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కారు నెంబరు ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు పోలీసులు. స్థానికంగా ఉన్న సిసి టీవీ ఫూటేజ్ ను పరిశీలీస్తున్నారు పోలీసులు.

## ఎత్తు బంగారం కొనాలంటే ఆధార్ ఉండాల్సిందే



సమ్మక్క- సారక్క జాతరకు మేడారం ముస్తాబైంది. ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి జరిగే ఈ జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ ఏడాది కూడా అంగరంగా వైభవంగా జాతరను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సిద్దం చేస్తుంది.
మేడారం సమ్మక్క- సారక్క జాతర అంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది ఎత్తు బంగారమే.. ఇక్కడ బెల్లాన్ని ఎత్తు బంగారంతో పోల్చుతారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో వచ్చి వనదేవతలైన అమ్మవార్లకు ఈ ఎత్తు బంగారాన్ని సమర్పిస్తారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మేడారంలో ఎత్తు బంగారాన్నికొనుగోలు చేసిన భక్తులు వివరాలను సేకరించి తమకు అందజేయాలని వ్యాపారులకు ఎక్సైజ్ శాఖ ఆదేశించింది. భక్తుల నుంచి ఆధార్ జిరాక్స్, ఫోన్ నంబర్, ఇంటి అడ్రస్ తీసుకుని ఎత్తు బంగారన్ని విక్రయించాలని ఆదేశాలు జారీ చేసింది.
అయితే దీని వెనుక కారణం లేకపోలేదు. బెల్లాన్ని బయట అమ్ముకుని%ూ% గుడుంబా తయారీకి ఉపయోగించే అవకాశం ఉండటంతో అధికారులు ఈ నిబంధనలు పెట్టారు. బెల్లాన్ని విక్రయించి గుడుంబా తయారీ ఉపయోగిస్తే లక్ష జరిమానా విధిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు హెచ్చరించారు.

## పద్మ గ్రహీతలకు ప్రతి నెల రూ.25 వేలు పింఛన్

కవులు, కళాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యతన్నారు సీఎం రేవంత్ రెడ్డి. గ్రామీణ ప్రాంతాల కళాకారులను మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. అవార్డులతో మట్టిలో మాణిక్యాల ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. చప్పట్లు, దుప్పట్లు కాదు కళాకారులకు నగదు సాయం కూడా అందిస్తామని తెలిపారు సీఎం. ఒక్కో పద్మశ్రీ అవార్డు గ్రహీతకు రూ.25 లక్షల ఆర్థిక సాయంతో పాటుపద్మశ్రీ కళాకారులకు నెలకు రూ. 25 వేల పెన్షన్ అందిస్తామని ప్రకటించారు.
సంప్రదాయలు, భాషను గౌరవించుకునే విషయంలో మనమంతా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన ఒక కారక్రమంలో పద్మ పురస్కార గ్రహీతలను ప్రభుత్వం ఘనంగా సత్కరించింది.. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వెంకయ్య నాయుడికి సన్మానం అంటే మనల్ని మనం సన్మానించుకోవడమేనని చెప్పారు. ఢిల్లీ వెళ్లే తెలుగు రాజకీయ నేతలకు వెంకయ్య నాయుడు పెద్ద దిక్కుఅని చెప్పారు. ఆయనకు రాష్ట్రపతి అయ్యే అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. చిరంజీవి కమిట్ మెంట్ ఉన్న నటుడని చెప్పారు. పున్నమినాగులో ఏ స్థాయిలో నటించారో.. సైరాలోనూ అదే స్థాయిలో నటించారని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చిరంజీవి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. గొప్ప వ్యక్తుల పోత్సాహంతో ప్రజాపాలన కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# నేను సైబర్ బాధితుడినే
## డిజిపి రవిగుప్తా

సాధారణంగా ఎవరి చేతుల్లోనైనా మోసపోతే పోలీసుల వద్దకు వెళ్తాం%ూ% కానీ ఆ పోలీసులే మోసగాళ్ల బారినపడితేఎవరికి చెప్పుకోవాలి.. కొందరు పోలీసులు వివిధ రూపాల్లో మోసపోయారు. చిన్నస్థాయి ఉద్యోగస్తుల నుంచి ఉన్నతాధికారుల వరకు బాధితులుగానే ఉన్నారు.. అయితే చిన్నస్థాయి ఉద్యోగులు మోసపోయి పై అధికారుల వద్దకు వెళ్తుంటారు.. కానీ అదే పై అధికారి సైబర్ నేరగాళ్ల బారినపడ్డారు.

అది ఎవరో కాదు తెలంగాణ డీజీపీ రవిగుప్తానేనటా. అదానీ, అంబానీల వరకు సైబర్ నేరగాళ్ళు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. ఇలా తాను కూడా సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కినట్లు తెలంగాణ డిజిపి రవిగుప్తా తెలిపారు. ఎలా మోసపోయారో స్వయంగా ఆయనే వివరించారు. హైదరాబాద్ లోకి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిజిపి రవిగుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నియంత్రణ, ప్రజలకు అవగాహన కల్పించే అంశాలపై డిజిపి మాట్లాడారు. సైబర్ నేరాల బారినపడే వారిలో ఎక్కువగా చదువుకున్న వారే వుంటున్నారని%ూ% తాను కూడా ఇలాగే సైబర్ మోసగాళ్ల బారిన పడినవాడినే అని డిజిపి తెలిపారు.

ఓసారి విమానాశ్రయంలో వుండగా తనకు ఓ ఫోన్ కాల్ వచ్చిందని%ూ% విమానం కోసం ఎదురుచూస్తూ ఖాళీగానే కూర్చున్నాను కాబట్టి మాట్లాడానని డిజిపి రవిగుప్తా తెలిపారు. అయితే ఆ వ్యక్తి తనను మాటలతో నమ్మించి కొన్ని యూట్యూబ్ లింక్స్ ను పంపించాడని%ూ% వాటికి లైక్స్ కొడితే డబ్బులు వస్తాయని చెప్పాడన్నారు. ఇలా మాటలతో మభ్యపెట్టడంతో వారు చెప్పినట్లే యూట్యూబ్ వీడియోలకు లైక్స్ కొట్టానని%ూ% దీంతో తన బ్యాంక్ వివరాలు వారికి చేరిపోయాయని తెలిపారు. తనను మరింతగా ప్రలోభ పెట్టేందుకు రూ.150 తన ఖాతాలో వేసారని అన్నారు. కానీ తన ఖాతాలో డబ్బులు లేకపోవడంతో వదిలేసారని రవిగుప్తా తెలిపారు. ఇలా సైబర్ నేరగాళ్ల బారినపడ్డా ముందుజాగ్రత్తతో వుండటంవల్లే తాను మోసపోలేదని డిజిపి అన్నారు.

సైబర్ నేరాల గురించి అవగాహన వుండటంతో తాను రెండు బ్యాంక్ అకౌంట్లు ఉపయోగిస్తానని%ూ% డబ్బులు దాచుకోడానికి ఒకటి, ఆన్ లైన్ పేమెంట్స్ కోసం మరోటి వాడతానని డిజిపి తెలిపారు. ఆన్ లైన్ పేమెంట్స్ చేయాల్సి వస్తే డబ్బులు దాచే ఖాతాలోంచి జీరో అకౌంట్ లోని ఖాతాలోకి డబ్బులు వేసుకుంటానని%ూ% దాన్నుంచి పేమెంట్స్ చేస్తానని తెలిపారు. ఇదే తనను సైబర్ నేరగాళ్ల నుండి కాపాడిందని%ూ% తన జీరో అకౌంట్ వివరాలను సంపాదించిన కేటుగాళ్ళు అందులో డబ్బులేమీ లేకపోవడంతో వదిలిపెట్టారని రవిగుప్తా తెలిపారు. ఇలా ప్రతిఒక్కరు సైబర్ మోసాలపై అవగాహన కలిగివుండాలని డిజిపి రవిగుప్తా సూచించారు.



# కారులో మృతదేహం కలకలం

- **కారు వెనుక భాగంలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/ అక్షరం న్యూస్ : మణికొండలో కారులో మృతదేహం కలకలం రేపిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఉదయం విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు అని పోలీసులు తెలిపారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. కారు డ్రైవర్ సీటు వెనుక మృతదేహాన్ని గుర్తించారు. హత్యా లేక ఆత్మహత్యా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు పుప్పాలగూడ కు చెందిన రమేష్ గా పోలీసులు గుర్తించారు. స్థానికంగా ఉన్న సీసీ టీవీ ఫుటేజ్ ను పరిశీలించారు. మణికొండ మున్సిపల్ పుప్పాల గూడ లో వుండే వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి నిన్న యాదగిరిగుట్టకు వెళ్లి మద్యం సేవించారు. అనంతరం సాయంత్రం పుప్పాలగూడ గోల్డెన్ టెంపుల్ సమీపంలోకి రాగానే కారులో పెట్రోల్ అయిపోవడంతో వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డిలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి కారు దిగి వెళ్లి పోయేటప్పటికీ కారులో ఉన్న రమేష్ చనిపోయాడా లేక మద్యం మత్తులో నిద్రపోయి చనిపోయాడా, లేక ఇంకా ఏదైనా ఉందా అనేది తెలియలిసి ఉంది. కుటుంబ సభ్యులు మాత్రం స్నేహితులపై అనుమానం వ్యక్తం చేస్తున్నారని సీఐ హరికృష్ణ రెడ్డి తెలిపారు. 174 సి ఆర్ పి కింద కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళలకు ఘన సన్మానం..






ఖమ్మం /వైరా ఫిబ్రవరి 4 ( అక్షరంన్యూస్)

జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన లయన్స్ మహిళ వైద్యులు డాక్టర్ కాపా చంద్రకళ, డాక్టర్ తుమ్మ కవిత, డాక్టర్ పూర్ణ కంటి లక్ష్మి, డాక్టర్ దారెల్లి హరిత వారిని ఘనంగా వారి ఆసుపత్రుల నందు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళల యొక్క గొప్పతనాన్ని, తల్లిగా ఇంటిలో సేవలందిస్తూ, సమాజంలోని వివిధ రకాల అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్న వారికి సేవలందించడం చాలా గొప్ప పరిణామమని భవిష్యత్తులో మరింత మంది మహిళలు వైద్య వృత్తిలో ప్రవేశించాలని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ, రీజన్ చైర్పర్సన్ లగడపాటి ప్రభాకర్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి ,మాదినేని సునీత, కట్ల సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, తెల్లాకుల సందీప్ నూకల వాసు, మరికంటి రాంగోపాల్, తాళ్లపల్లి కృష్ణ, దాసరాజు కుటుంబరావు, సూతకాని శ్రీకాంత్, పనితీ సైదులు, నాగరాజు ఆసుపత్రుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనకు మహిళకు కుట్టు మిషన్ వితరణ...




ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)

మహిళలకు ఉపాధి కల్పన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో వారి జీవనోపాధి వారే పోషించుకోవాలని ఆలోచనతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు లయన్ ఏనుగు హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా శాంతి నగర్ కు చెందిన కొమ్ము భవానికి కుట్టు మిషన్ అందజేస్తూ ఆయన మాట్లాడినారు ఈ కార్యక్రమంలో రీజన్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకర్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, కట్ల సురేష్, తాడికొండ రాము, వేమిరెడ్డి రామ శేషారెడ్డి, చెడే సురేష్, ఎలమద్ది రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల యుగేందర్ జన్మదిన వేడుకలు..







- **రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్...**

ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)

రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో ఘనంగా జరిగాయి..ఈ సందర్భంగా స్థానిక బైపాస్ రోడ్డు లోని సప్తపది ఫంక్షన్ హాల్లో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం తుమ్మల అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రముఖ పిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్ ప్రారంభించారు. అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేయడం కోసం బారులు తీరడంతో విశేష స్పందన లభించినట్లైంది,రికార్డు స్థాయిలో దాదాపు అయిదు వందల మంది రక్తదానం చేశారు,అంతే కాకుండా కార్యకర్తలతో పాటు స్వయంగా యుగంధర్ ర్రక్తదానం చేశారు.ఆ తరువాత జరిగిన కార్యక్రమంలో అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బారీ కేకును తుమ్మల యుగంధర్ కట్ చేశారు.. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా అభిమానంతో ఇన్ని వందల మంది రక్తదానం చేయడం గర్వంగా వుందని,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద,నా మీద వున్న అభిమానం,ప్రేమతో కార్యకర్తలు చేసిన రక్తదానం ఎంతో మంది తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రాణాలు నిలబెడుతుందని అన్నారు..

రాబోయే రోజుల్లో తుమ్మల నాగేశ్వరరావు ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి,సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని,నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని,గత ఎన్నికల్లో ముఖ్యంగా యువత తుమ్మల నాగేశ్వరరావు గెలుపులో అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ప్రముఖ పాత్ర పోషించిందని వారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని,

నా జన్మదినం సందర్భంగా ఇన్ని వేలమంది కార్యకర్తలు హాజరై నన్ను ఆశీర్వదించినందుకు వారికి నా జీవితాంతం రుణపడి ఉంటానని,భవిష్యత్తులో వారందరికీ అండదండగా ఉంటానని,మీ ప్రేమా,అభిమానాలు ఇలాగే కొనసాగాలని అన్నారు..ఈ కార్యక్రమంలో

సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, కార్పొరేటర్లు కమర్తపు మురళి,చావా నారాయణరావు, మిక్కిలినేని మంజుల నరేందర్, రావూరి కరుణా సైదాబాబు, మలీదు జగన్, మలీధు వెంకటేశ్వర్లు, చంద్రకాని చంద్రం,జిల్లా కాంగ్రెస్ నాయకులు,మహ్మద్ అశ్రీఫ్,పోట్ల వీరేందర్, షేక్ అబ్దుల్ రషీద్,సాధు రమేష్ రెడ్డి, తుపాకుల యలగొండ స్వామి,బాణాల లక్ష్మణ్, బొమ్మ ఉదయ్,నాళం సతీష్,మహిళా కాంగ్రెస్ నాయకులు చల్లా ప్రతిభా రెడ్డి,బిక్కసాని స్వరూపా రాణి, మేదరమెట్ల స్వరూప తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కుల వివక్ష పై అవగాహణతో ఉండి ఇతరులకు ఆదర్శంగా నిలవాలి

**న్యూ మోడరన్ ఈక్రా పాఠశాలలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో పాల్గొన్న ప్రముఖులు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.04/అక్షరం న్యూస్బీ ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కు మహాత్మ పూలే, డా.బిఆర్ అంబేద్కర్ ల దార్శనికత్వ వెలుగులో, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఎస్సీబీ నగర్ లోని న్యూ మోడరన్ ఇక్రా పాఠశాలలో ప్రిన్సిపల్ ఎం.ఏ .బాసిత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన వ్యక్తిత్వ వికాస సదస్సులో ప్రముఖులు సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, బహుజన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ యస్.వెంకటేశ్వర్లు, డిజిఎం చంద్రమౌళి లు పాల్గొని మాట్లాడారు. పూలే ,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ల మార్గనిర్దేశంలో, సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి పరుచుకోవాలని తెలిపారు. క్రమశిక్షణ, వ్యక్తిగత ప్రవర్తన, విద్యాభ్యాసం, రాజ్యంగం, కులవివక్షతలపై, పూర్తి అవగాహణతో ఉండి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. తొలుత పాఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జినుగు బాలశౌరి , బుద్దిస్ట్ సొసైటీ ఇండియా భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు కమలారని, బామ్ సేఫ్ జిల్లా కేడర్ సుగుణరావు, మొక్కల రాజశేఖర్, నబి సాహెబ్ , బిక్కులాల్, శంకర్, రాజశేఖర్ సురేష్, లక్ష్మి, శివ, పిచ్చయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు.



# మల్లన్న ఆలయానికి భక్తుల తాకిడి

ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్) జిల్లాలోనే అతిపెద్ద సైబర్ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో సమ్మక్క సారక్క జాతర ఉన్నందువల్ల ప్రతిభక్తుడు ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి కి మొక్కలు చెల్లించుకుని సమ్మక్కని దర్శించుకోవడం జరుగుతుంది అందుకోసమని ఆదివారం రోజున వివిధ జిల్లాల నుండి కాదు రాష్ట్రాల నుండి అత్యధికంగా భక్తులు హాజరయ్యారు సరైన పార్కింగ్ సౌకర్యం లేక రోడ్డుపైనే అనేక వాహనాలు నిలిచిపోయి వాహనదారులకు యాత్రికులు ఇబ్బంది పడ్డారు అదేవిధంగా ఇదే అదునుగా ఆలయానికి వచ్చిన భక్తులను విపరీతమైన డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు ఆవేదన చెందారు అదేవిధంగా పట్నం మీద విచ్చలవిడిగా 300 నుండి 500 రూపాయలు పెట్టేదాకా పట్నం వేయడం లేదని అదే విధంగా స్పెషల్ దర్శనానికి 50 రూపాయలని బోర్డుపెట్టి వంద రూపాయలు తీసుకుంటున్నారని అదేవిధంగా మదనం పోచమ్మ బోనం చిట్టికి ?10 బదులు 50 రూపాయలు వసూలు చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా భక్తులు ఆలయ అధికారులను సమాచారం అడగాలంటే ఆలయ హెల్ప్ లైన్ నెంబర్లు కనబడకపోవడం భక్తులను అయోమయానికి గురిచేస్తుంది నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేయడమే తప్ప భక్తుల సౌకర్యం కల్పించలేకపోతున్నారని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# నాడు పూరిగుడిసె నేడు కొత్తఇల్లు

- **ప్రతీ ఒక్కరం సేవాగుణాన్ని అలవర్చుకోవాలి**
- **మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్**

కొడకండ్ల, జనవరి04(అక్షరం న్యూస్):

ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడవ హౌసింగ్ ప్రాజెక్ట్ లో భాగంగా దాతల సహకారంతో జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో పేద వృద్ధురాలి కొరకు కేవలం 15 రోజుల్లోనే గృహ నిర్మాణం చేసి ఆదివారం రోజున మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ చే దాతలందరి సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా గంటా రవీందర్ మాట్లాడుతూ సామాజిక సేవ కొరకు అందరూ ముందుకు రావాలని, సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, దేవుడే స్వయంగా వచ్చి ఎవరికి సాయం చేయడని,సాయం చేసే వాడే నిజమైన దేవుడని మాట్లాడుతూ ఆర్థిక సాయం చేయకపోయినా మాట సహాయం, చేతి సహాయం లాంటివి చేసిన సేవే అని తెలియజేశారు.సంపాదించిన దానిలో రూపాయి ఇతరులకు దానం చేసే వారే నిజమైన ధనవంతులని తెలియజేశారు. అనంతరం ఎంపీటీసీ అందె యాకయ్య మాట్లాడుతూ ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సేవలను,అధ్యక్షులను వారి బృందాన్ని అభినందించారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడ జరిగినా మా వంతుగా సాయం చేస్తానని తెలియజేశారు.అధ్యక్షులు ప్రసన్న కుమార్ ని అభినందిస్తూ గతంలో కరోనా సమయంలో కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లోనూ అదేవిధంగా పాలకుర్తి నియోజక వర్గంలో నిత్యవసర వస్తువుల, మాస్క్ లు,ఆహార పోట్లాలు పంపిణీ చేస్తూ సమాజ సేవలో తన వంతు సాయం చేస్తున్నాడని ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ధోర్ణం ప్రభాకర్ మరియు పాలకుర్తి దేవస్థాన మాజీ డైరెక్టర్ అందె వెంకన్న,మండల కాంగ్రెస్ యువజన నాయకుడు అందె హరీష్ ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ మాట్లాడారు.చిట్ట చివరిగా అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ కొడకండ్ల మండల కేంద్రం లో గుడిసెలు లేకుండా చేయడమే మా ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ లక్ష్యం అని తెలియజేస్తూ దాతలు ముందుకు వచ్చి సాయం చేస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయడానికి మా వాలంటరీస్,ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని తెలియజేశారు.అనంతరం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రవీందర్ ని,అతిథులను,పెద్దలను, దాతలను ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు శాల్వాలతో సత్కరించి అభినందించారు.అనంతరం భోజనాలు చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంకి గ్రామ పెద్దలు,కాలనీ ప్రజలు,దాతలు, పాల్గొన్నారు.



# ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటుకు చేయాలని వినతి



ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్ )

తెలంగాణ ఉద్యమ నాయకులు చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ని , బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ని మరియు మంచేరియల్ శాసనసభ్యులు ప్రేమ సాగర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటుకు కృషి చేయాలని వినతి పత్రం అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా కేవలం కేసులు ఉన్నవారికి కాకుండా ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్న వారికి కూడా పథకం వర్తించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారులు తమ జీవితాలను త్యాగం చేశారని అన్ని విధాల నష్టపోయారని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్ర నిరాశతో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్న తమను గుర్తించి ఆదుకుంటారో ఏమో అని ఉద్యమకారులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారుల అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాడ నారాయణ రెడ్డి , సుధాకర్ , రాజన్న , ప్రకాష్ , సత్యనారాయణ , శంకర్ , లక్మయ్య , లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు...

## జాతీయ పురస్కారం నంది అవార్డు అందుకున్న మాజీ సర్పంచ్ కోమలత శ్రీనివాస్



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 04 (అక్షరం న్యూస్) యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని హనుమకొండ టీఎన్జీవో భవనంలో జరిగిన జాతీయ పురస్కార నంది అవార్డులను అందించారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని అబిడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓజ్జా కోమలత శ్రీనివాసు గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది అదే విధంగా అవయవ శరీర దానాలకు తమ గ్రామపంచాయతీ పలకవర్గం ఆధ్వర్యంలో గ్రామం మొత్తం అవయవ శరీర దానాలు చేస్తామని ఏకవచ తీర్మానం చేసి సంబంధిత కలెక్టర్ అందజేసిన ఘనత అదే విధంగా గ్రామంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను జాతీయ పురస్కార నంది అవార్డును అందించారు నంది అవార్డులు అనుకున్న దంపతులకు మండలంలో అధికారులు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి4 (అక్షరం న్యూస్): వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన గుడికందుల కనకయ్య (66) గత గురువారం రోజున కాలకృత్యాలు తీర్చుకోవడంలో భాగంగా బాత్రూం కి వెళు న్న క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. వెంటనే అతని భార్య చిలుకమ్మ, కుమారుడు త్రిజ్ఞానేష్ స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం మృతి చెందాడు. మృతిని కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

## ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ ఏరియాలో గుర్తు తెలియని శవం లభ్యం



జ్యోతి నగర్ ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి మార్కెట్ ఏరియ గోడ పక్కన గుర్తుతెలియని శవం లభించిందనిఎన్టిపిసి ఎస్ఐ జీవన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారంగుర్తుతెలియని మగ వ్యక్తి శవము వయస్సు అందాదా 30-35 : మధ్యన ఉన్న వ్యక్తి ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ ఏరియా లో గత 3-నెలలుగా హిందీలో మాట్లాడుతూ, తిరుగుతూ భిక్షాటన చేస్తూ ఆదివారం ఉదయం 12గ0లకు మేడిపల్లి మార్కెట్ ఏరియా లో కాంపౌండ్ వాల్ ప్రక్కన చనిపోయి ఉన్నాడు.. ఇట్టి శవమును గుర్తుపట్టుటకు ఆనవాలు. మృతుడు ఎత్తు 5-1”, తెలుపు రంగులో ఉండి, కోలా మొహం, జుట్టు మరియు గడ్డం బాగా పెరిగి ఉన్నవి, ఒంటి మీద బనియన్ మాత్రమే ధరించి ఉండి రగ్గు కప్పుకొని ఉన్నాడు. రామగుండము మున్సిపాలిటీ సానిటరీ సూపర్ వైజర్ వంగర సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. ఇట్టి మగ వ్యక్తి శవమును గుర్తించిన యెడల ఈ క్రింద తెలుపబడిన ఫోన్ నంబర్స్ కి సమాచారం అందించగలరు.

# నిజాన్ని నమ్మకుండా చేసి..కాంగ్రెస్ అబద్దాలు ప్రచారం చేసి ఓట్లు దండుకుంది

- ఏ ప్రభుత్వ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో ఫిబ్రవరి చివరి వరకు ప్రభుత్వం స్పష్టం చేయాలి
- అబ్దుల్ కలాం ఆశయాలను.తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్ అమలు చేశారు
- కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్పల్లి వినోద్ కుమార్ హాజరు



రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/ఫిబ్రవరి4(అక్షర న్యూస్)

గంభీరావు పేట మండలంలోని గజసింగరం గ్రామం లో టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని 21 గ్రామపంచాయతీల మాజీ సర్పంచు ల తో పాటు పాలకవర్గం దిగ్విజయంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఆత్మీయ సన్మానం నిర్వహించి, శాలువాలతో సన్మానించరు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ. గ్రామపంచాయతీ సర్పంచ్ గా,పాలకవర్గ సభ్యులుగా ఎన్నుకున్న ప్రజలకు, ఐదు సంవత్సరాలు అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై వారు మాట్లాడుతూ.ప్రజాస్వామ్యంలో పదవులు వస్తుంటాయి పోతుంటాయి. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి శాశ్వతంగా ఉంటుందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు గ్రామాలు అభివృద్ధి జరగలేదని. 2014లో కేసీఆర్ గారు సీఎం అయ్యాక పదేళ్ల కాలంలో గ్రామాలను అభివృద్ధి లో అగ్రగామిగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి దొడ్డిదారిలో అధికారంలోకి వచ్చిందని, నిజాన్ని నమ్మకుండా చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ సర్కారు 1.61లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగులకు జనవరి,ఫిబ్రవరి నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి జీతాలు వేశారో లేదో నిజం చెప్పాలని అన్నారు. డిసెంబర్ 24 వరకు 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు నింపుతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పాడని, ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి చివరి వరకు ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో 7వేల మంది స్టాప్ నర్సుల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్ష నిర్వహిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు.ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది కోట్లాది మొక్కలు నాటడం జరిగిందని, ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు, స్మశానవాటికలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ,జడ్పీటీసీ, జడ్పీ కో ఆప్షన్,వైస్ ఎంపీపీ, ఏయంసి చైర్మన్,సెస్ డైరెక్టర్,బారస. జిల్లా అధ్యక్షులు తోట అగయ్య అధ్యక్షులు,ప్యాక్స్ చైర్మన్, సర్పం చ్లు,ఎంపీటీసీలు,ఉపసర్పంచ్ లు, ఏయాంసీ సభ్యులు మండల పార్టీ కార్యవర్గం,గ్రామశాఖ అధ్యక్షులు, ,వార్డ్ సభ్యులు,ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, తెరాస కార్యకర్తలు,మహిళ నాయకురాలు, తెరాస అనుబంధ సంస్థల అధ్యక్షులు మరియు కార్యవర్గం,యూత్ సభ్యులు, సోషల్ మీడియా వారియర్,తదితరులుకు పాల్గొనగలరు

## రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నందు వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో ఎండీ రజాక్ కు ఘన సన్మానం



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి. 04/ అక్షరం న్యూస్‌బీ

రుద్రంపూర్, గౌతంపూర్ నందు సింగరేణి కంపనీ సహాయ సహకారాలతో ఎంతో ప్రతిష్టత్మకంగా శువిశాలమైన ప్రదేశంలో రూపుదిద్దుకున్న ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నందు వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు కృషి చేసిన ఎండీ రజాక్ కు ఆదివారం ఘనంగా సన్మానించారు. .ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ స్టేడియం ఏర్పాటులో సి.ఎండి బలరాం, అందరు డైరెక్టర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్లు రమణ మూర్తి , నర్సింహారావు , జక్కం రమేష్ , షాలేం రాజు , పీవీకే 5 గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ హోదాలో అరకొర సౌకర్యాలతో వున్న గ్రౌండ్ ను అభివృద్ధి చేయాలనీ వినతిప్రత్రాలు ఇచ్చిన వెంటనే వాటిని ఆమోధించి ఈ స్టేడియం ఇంత చక్కగా ఏర్పాటు కావడానికి వారు ఎంతో సహకరించారు. వారందరికీ కార్మికుల తరపున, క్రీడాకారుల తరపున ధన్యవాదములు తెలపినారు. అదేవిదంగా ఈ స్టేడియంలో సింగరేణిలో ఎక్కడలేని విదంగా ఫ్లెడ్ లైట్స్ ఏర్పాటు, గుంతలుగా వున్న గ్రౌండ్ సదును చేయడం, క్రికెట్ ప్రాక్టీస్ కొరకు నెట్ ఏర్పాటు గ్రౌండ్ ఏరియా ను పెద్దది చేయడంలో సహకరించిన సివిల్ డిపార్ట్మెంట్, ఏరియా వర్కుషాప్, ఆర్ సి హెచ్ పి జీకే ఓసీ అధికారులకు, సిబ్బందికిధన్యవాదములు తెలపడం జరిగినది.ఈ స్టేడియంలో సింగరేణి స్థాయి క్రికెట్ పోటీలు, జిల్లా, రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ టోర్నమెంట్స్ జరుతుండడం ఎంతో శాంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వాకర్స్, క్రీడాకారులు గ్రౌండ్ లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి రజాక్ దృష్టికి తీసుకోచారు. స్టేడియం నందు వాకింగ్ ట్రాక్, గ్రాస్ తో గ్రీనరి, ఇండోర్ గేమ్స్ ఆడడానికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగినది. తప్పకుండ సింగరేణి ఉన్నత అధికారులకు విన్నవించి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా రజాక్ ను ఐ ఎన్ టీ యు సి కొత్తగూడెం ఏరియా వైస్ గా ఎన్నిక అయినందుకు వారికీ అందరు శుభాకాంక్షలు తెలిపినారు. నాకు పదవి రావడానికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సంజీవ రెడ్డి, జన ప్రసాద్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాల్గొన్నవారు. మోహనరెడ్డి, గోపాల్, గౌతమ్, రాజేశ్వర్రావు, చిలక రాజయ్య, అనొక రాజ్, బాబన్న ఆరె నాగభూషణం, చంద్రయ్య, కొప్పుల కుమార్, రమణ, దిల్ దార్ ఖాన్, శ్రీనివాస్, ప్రభాకర్, మల్లయ్య, శశిధర్ వంశీ, సత్యనారాయణ, డాక్టర్ రాము, వెంకటేశ్వర్లు, మల్లయ్య , సూర్యనారాయణ, మనోహర్, వాకర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

- అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలి...
- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి. 04/ అక్షరం న్యూస్

నేడు కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.

## అధ్వానీకి భారతరత్న ఇవ్వడం సంతోషంగా ఉంది : కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/ అక్షరం న్యూస్ : అద్వానీకి కేంద్ర ప్రజా ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడం సంతోషంగా ఉందని నార్సింగి మున్సి పాలిటీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. ఆదివారం ఈ మేరకు ఆయన మాట్లాడు తూ.. బీజేపీని అట్టడుగు స్థాయి నుంచి అధికార పీఠం ఎక్కించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు అద్వానీ అని పేర్కొన్నారు. ఆయన చరిష్మా వల్లనే 1989 లోక్‌సభ ఎన్నికల్లో రెండు సీట్లు గెలుచుకున్న బీజేపీ 85 సీట్లు గెలుచుకుందన్నారు. దీంతో లాల్ కృష్ణ అద్వానీకి ఎట్టకేలకు భారతరత్న లభించడం సంతోషంగా ఉందన్నారు. బిజెపి డోయెన్ తన పార్లమెంటరీ, పరిపాలనా సామర్థ్యాల ద్వారా దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని గుర్తు చేశారు.

## అమృత అవెన్యూ నూతన కమిటీ ఎన్నిక

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో అమృత అవెన్యూలో ఎలాంటి సమస్యలు తలెత్తినా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అమృత అవెన్యూ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు రవికుమార్ అన్నారు. ఆదివారం అమృత అవెన్యూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. 7వ వార్డ్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ను అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నూతన కమిటీ ఉపాధ్యక్షులు ప్రదీప్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జవార్, కోశాధికారి భాస్కర్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు పాపయ్య యాదవ్, విజయ్, విమల్, జగదీష్, శ్రీదేవి, తేజ వికాస్, అనిత చౌదరి, లలిత, రాజుగౌడ్, సలహాదారులు జయకుమార్, శంకర్, ఆంజనేయులు తదితరులను ఎన్నుకున్నారు.



# ఎమ్మెల్యే దొంతిని కలిసిన నంగారభేరి రాష్ట్ర నాయకుడు జైత్రం నాయక్



వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 4 అక్షరం న్యూస్/ నర్సంపేట గెస్ట్ హౌస్ యందు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని కలిసిన నర్సంపేట డివిజన్ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు నంగారా బేరి రాష్ట్ర నాయకులు జాటోత్ జేత్ రామ్ నాయక్ మాట్లాడుతూ ఖానాపురం మండల పరిధిలో గల అన్ని తండాల సమస్యల గురించి మరియు సంగెం కాలువను మంగళ వారి పేట పరిధిలో గల పది తండాలకు వ్యవసాయానికి నీరు అందేలా కొత్తగా కాల్వను నిర్మించడానికి మంజూరి చేయగలరని అదేవిధంగా మిగిలిన పోడు భూములకు పట్టాలు ఇప్పించాలని కోరనైనది. మంగళ వారి పేట నుండి పడాలగుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు బీటి రోడ్డు మంజూరు, కొడ్తి మాట్ తండా వాగు బ్రిడ్జి నిర్మాణం మంగళ వారి పేట నుండి మర్నాగి బోడు తండా వరకు బీటి రోడ్డు మంజూరు మంగళవారి పేట. నుండి గొల్లగూడెం తండా వరకు బీటి రోడ్డు చేయాలనీ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలొ గ్రామ పార్టీ అధ్యక్షుడు లావుడియా కృష్ణ, లావుడియా బాలు,గుగులోతు రాజన్న ,గుగులోతు వాల్య ,భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదల సమస్యల పట్ల స్పందించే కన్నా వంటి వ్యక్తి మరణం తీరని లోటు డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.04/ అక్షరం న్యూస్‌బీ పాల్వంచ దమ్మపేట సెంటర్ చిన్నా, కన్నా హొటల్ యజమాని నవ్వుల వీరభద్రం (కన్నా) అకాల మరణం విచారకరమని డీసీఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. కన్నా గుండెపోటుతో శనివారం మరణించారు. ఆదివారం దమ్మపేట సెంటర్ లోని అయన భౌతికకాయానికి కొత్వాల పూలమాలవేసి నివాళులర్పించి, అయన సోదరుడు చిన్నాకు, కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేదల సమస్యల పట్ల స్పందించే కన్నా వంటి వ్యక్తి మరణం తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణరావు, రాయల్ పాన్ షాప్ ఎం. డి.హాషం ,కందుకూరి రాము, దారా చిరంజీవి, గంధం నర్సింహారావు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరుగు సమ్మె విజయవంతం చేయండి..

- "సీఐటీయూ సెమినార్"
- సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు,





గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్

ఆదివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అర్జి1, బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో, 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని, అర్జి1, కార్యదర్శి మెండె శ్రీనివాస్ అధ్యక్షతన, గోదావరిఖని సిఐటియు ఆఫీసులో సెమినార్ నిర్వహించడం జరిగింది అన్నారు. ముఖ్యఅతిథిగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావు హాజరై మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద విధానాలతో, ప్రజలను కార్మికులను రైతులను మోసం చేస్తుందని ప్రజా కార్మిక వ్యతిరేక చట్టాలను చేస్తూ పెట్టుబడిదారులకు కార్మికులు బానిసలుగా మారే విధానాలు అవలంబిస్తుందని, బిజెపి ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేకత రాకుండా శ్రీరాముడు పేరుతో మతం మత్తులో నింపుతూ, మైండ్ గేమ్ ఆడుతుందని, ఇప్పటికే సింగరేణి, కోల్ ఇండియా కొత్త బావులను తీయకుండా వాటికి పర్మిషన్ ఇవ్వకుండా ఈ వేలం పేరుతోటి అనేక బొగ్గు గనులను ప్రైవేటు వారికి అప్పజెప్పడం జరిగిందని, సింగరేణి కార్మికులు ఇన్కమ్ టాక్స్ పేరుతోటి నిలువు గతి 10 సంవత్సరాలుగా నిలువు దోపిడీ చేస్తున్న ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కూడా ఇన్కమ్ టాక్స్ లో వెసులుబాటు ఇవ్వకపోవడం ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనం అన్నారు, ఒకపక్క గుత్తా పెట్టుబడిదారులకు ఇన్కమ్ టాక్స్ లో రాయితీలు ఇస్తూ అనుకూలమైన చట్టాలు చేస్తూ, కార్మికులకు అనుకూలమైన 29 లేబర్ చట్టాలను నాలుగు కొడులు గా మార్చి వారికి అనుకూలంగా వ్యవహరిస్తుందని, 2024 ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో పూర్తి స్థాయిలో విజయవంతం చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఓడించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుకు నామాని భిక్షపతి, అర్జి1, కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఆరేపల్లి రాజమౌళి, ఎస్కే గౌస్, సానం రవి, దాసరి సురేష్, సాయి కృష్ణ, వంగల శివరాం రెడ్డి, వెంకటేశ్వర్లు, పి శ్రీనివాస్, శంకర్ రెడ్డి, జే మల్లేష్, సిహెచ్ లక్ష్మణ్, సమ్మయ్య, తదితరులతోపాటు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవుని గుట్ట తండా గిరిజనుడిపై ఎలుగుబంటి దాడి



రాజన్న సిరిసిల్ల జిల్లా /అక్షరం న్యూస్ /ఎల్లారెడ్డిపేట/ ఫిబ్రవరి :04

ఎల్లారెడ్డిపేట మండలం దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ కి చెందిన గుగులోత్ హారిలాల్ ( 55 ) అనే గిరిజనుడిపై ఆదివారం సాయంత్రం ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది, ఎలుగుబంటి అతని రెండు కను గుడ్లను పికి వేసి ముఖాన్ని చిద్రం చేసింది, ఈ పరిస్థితుల్లో ఆయన తనను రక్షించమని కేకలు వేయడం తో చుట్టు పక్కల వారు కర్రలు చేతబూని అరవడంతో అతన్ని ఎలుగుబంటి వదిలిపెట్టి పారిపోయిందని ఈ విషయాన్ని అతని భార్యలు గేనవ్వ కు , కరుణవ్వ కు సమాచారం అందించగా వారు వారి కుమారుడైన దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ పెంటయ్య నాయక్ సమాచారం అందించగా వారు వెంటనే అతన్ని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆశ్వీణీ హాస్పిటల్ కు తరలించారు , పరిస్థితి విషమంగా ఉండటంతో అతన్ని హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు, హారిలాల్ అనే గిరిజనుడు వ్యవసాయ పనులు చేస్తూ మేకల కాస్తాడు, హారిలాల్ తన పోలం పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా ఈ సంఘటన జరిగిందని ఫారెస్ట్ అధికారులు ఈ గిరిజన కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు,

# " గ్రామీణ వైద్యు సేవలు అభినందనీయం "

**సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలి సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్.కె.సాబీర్ పాషా**



భద్రాద్రి జిల్లా /లక్ష్మిదేవిపల్లి/ ఫిబ్రవరి.04 /అక్షరం న్యూస్ : అత్యవసర పరిస్థితిలో మారుమూల పల్లెల్లో వైద్య సేవలందిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. లక్ష్మిదేవిపల్లి మండలం లోతువాగు ఏరియాల ఎస్.ఆర్ గార్డెన్స్లో ఆదివారం జరిగిన స్మర్ళ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా స్థాయి మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ వైద్యం అందుబాటులోలేని మారుమూల ఏజెన్సీ పల్లెల్లో ఉంటూ ఎన్నో కష్టాలు పడుతూ అక్కడి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారని, ఎంతో మంది ప్రాణాలు కాపాడిన చరిత్ర గ్రామీణ వైద్యులు ఉందన్నారు. సుదూర ప్రాంతాల వెల్లి వైద్యం చేయించుకోలేని పేదలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. కొన్ని సందర్భాలలో దాడులకు గురి అవుతున్నప్పటికి నమ్ముకున్న వృత్తిపైనే ఆధారపడి జీవనా సాగిస్తున్నారని, ఇలాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ వైద్యులు సమిష్టిగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వీరిని గుర్తించి అధికారికంగా వైద్యం అందించే వెసులుబాటు కల్పించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు అండగా ఉండాలి : హరీష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/ అక్షరం న్యూస్ : క్యాన్సర్ బాధితులకు అండగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ప్రపంచ క్యాన్సర్ డే పురస్కరించుకొని ఎన్ఎంజే క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించి, క్యాన్సర్ బాధితులకు పండ్లు, దుస్తుల పంపిణీ చేశారు. వారి అవసరాలు బాధలను తెలుసుకొని తగిన విధంగా ఆర్థిక సాయం చేయడానికి ముందుకు రావడం హర్షించాల్సిన విషయమన్నారు. ప్రతి ఒక్కరు కూడా క్యాన్సర్ డే పురస్కరించుకొని మీ వంతు బాధ్యతగా స్థానికంగా ఉన్న బాధితులకు అండగా నిలుస్తారని ఆశిస్తున్నామన్నారు. దసరా, దీపావళి వంటి పండుగలకు వేల రూపాయలు ఖర్చు చేసే బదులు మహమ్మారి క్యాన్సర్‌ను నివారించడానికి అవగాహన సదస్సులు, బాధితులకు తగిన విధంగా సహాయం అందించడానికి ముందుకు వస్తారని ఆశిస్తున్నామన్నారు. పోలపల్లి నాగరాజు, రాజశేఖర్, మహేశ్వర్ రెడ్డి ,మహేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల దంపతులు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.04/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, పుష్పయాగంలో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు హాజరై కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న త్రిదండి చిన జీయర్ స్వామి ప్రవచనాలను శ్రద్ధగా ఆలకించారు. కొత్వాల దంపతులు చిన జీయర్ స్వామి ఆశీర్వాదం పొందారు.

# సింగరేణిలో రాజకీయజోక్యాన్ని ప్రోత్సహింస్తుంది యాజమాన్యమే

- ప్రభుత్వ పెద్దలతో నియామకాల పత్రాలు అందించాలనే ప్రయత్నం మానుకోవాలి
- వర్కర్స్ యూనియన్ నేత వట్టికొండ మల్లికార్జున్ రావు



భద్రాద్రి జిల్లా చుంచుపల్లి ఫిబ్రవరి.04 అక్షరం న్యూస్‌బీ గత ప్రభుత్వ హయాంలో రాజకీయ..జోక్యాన్ని అరికట్టకుండా ప్రోత్సహించిన యాజమాన్యం ప్రస్తుత ప్రభుత్వానికి కూడా ఊడిగం చేసి మెప్పు పొందే ప్రయత్నాలు ప్రారంభించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్రావు ఆరోపించారు. చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఏరియా బ్రాంచి కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్లో ఉన్న వారసత్వ ఉద్యోగాలతో పాటు ఒక్క రోజు విధులు నిర్వహించి నిలిపివేయబడిన జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ గ్రేడ్-2 అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించిందని, వారసత్వ ఉద్యోగాలు, క్లరికల్ ఉద్యోగాల సమస్యపై పలుమార్లు ఆందోలనలు నిర్వహించడంతోపాటు యాజమాన్యంతో చర్చలు జరిపి ఒప్పించామన్నారు. ఈ ఒప్పందం మేరకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల సమక్షంలో 600మందికిపైగా వారసులు, క్లర్కులకు ఉద్యోగాల నియామక ప్రతాలు అందించాల్సిన యాజమాన్యం అందుకు భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఈ నియామక పత్రాలు ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా అందించేందుకు నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మితిమీరిన రాజకీయ జోక్యం, దోపిడి వల్ల సింగరేణి సంస్థ దివాలా స్థాయికి చేరిందని, అదే తప్పిదం ప్రస్తుతం జరుగుతోందని, దీన్ని కార్మికవర్గం కండించాలని కోరారు. ప్రభుత్వ పెద్దలతో నియామకపత్రాలు అందించాలనే ఆలోచనను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక శాఖ తక్షణమే గుర్తింపు, ప్రాతినిధ్య దృవీకరణ పత్రాలు యూనియన్లకు అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు జి.వీరస్వామి, జె.గట్టయ్య, కె.రాములు, మురాద్, హుమాయున్, సందెబోయిన శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు ఏకాగ్రతతో చదువుకొని ప్రతిభ చాటాలి :

**ఫేర్వెల్ వేడుకలలో జోనల్ ఇంచార్జ్ సతీష్, కళాశాల ప్రిన్సిపల్ అశోక్ ...**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/చుంచుపల్లి/ఫెబ్రవరి 4/ అక్షరం న్యూస్ :

మండల పరిధిలోని ఎస్సిబి నగర్ ఎస్.ఆర్ కళాశాలలో జోనల్ ఇంచార్జ సతీష్ ఆద్వర్యంలో ఫేర్వెల్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జోనల్ ఇంచార్జ సతీష్, కళాశాల ప్రిన్సిపల్ అశోక్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల జోనల్ ఇంచార్జ్ సతీష్, ప్రిన్సిపాల్ అశోక్ లు మాట్లాడుతూ విధ్యర్దినిలు ఏకాగ్రతతో చదువుకొని ప్రతిభ చాటాలని, ప్రతి విద్యార్థిని ప్రణాళిక బద్దంగా సబ్జెక్టు లను చదువుకోవలన్నారు. సబ్జేకట్ లపై ఏమైనా అనుమానాలు వుంటే సంబంధిత అధ్యాపకులను సంప్రదించి నివృతి చేసుకోవాలన్నారు. పరీక్షా సమయాలలో ఒత్తిడిని జయించాలన్నారు. ప్రతి విద్యార్ధిని ఒకరితో ఒకరు స్నేహభావంతో వుంటూ ప్రశాంత వాతావరణం లో కళాశాల ఆవరణలో గడపలన్నారు. తల్లి, తండ్రులు తమపై పెంచుకున్న నమ్మ కాన్ని వమ్ము చేయకుండా చదువుకోవాలన్నారు. పరిక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి చదువు నేర్పిన కళాశాల అధ్యాపకులకు, తల్లి తండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకోని రావాలన్నారు. కష్టపడి చదువుతేనే జీవితం లో వివిధ రంగాలలో స్తిరపడ వచ్చన్నారు. ఆటపాటలతో క్లాసికల్ డాన్సులతో విద్యార్థుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ డ్యాన్సులు వేసుకున్నారు. వారికి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు కల్చరల్ యాక్టివిటీస్ కూడా అవసరమేనని ఈ అవకాశాన్ని కల్పించిన జోనల్ ఇన్చార్జి కి కళాశాల ప్రిన్సిపల్ అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలరెడ్డి, క్రాంతి,అలాగే లెక్చరర్స్ శ్రీనివాసరావు, నర్సారెడ్డి, గోపాలకృష్ణ, రాజేష్ ,హుస్సేన్, యాకోబ్ పాషా, పరంజ్యోతి,శ్యామ్ నాన్ టీచింగ్ స్టాఫ్ షకీల్, పరిమిల, రాధిక, స్రవంతి,సౌజన్య పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో వివాహిత అదృశ్యం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/ అక్షరం న్యూస్ : ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇద్దరు పిల్లలతో కలిసి బయటకు వెళ్లిన ఓ గృహిణి అదృశ్యమైంది. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిరేవులకు చెందిన మహేష్, తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. కాగా ఈ నెల 1 వ తేదీన మహేష్ భార్య, ఇద్దరు పిల్లలు అనిరుధ్(6), అన్షిత్(1) లను తీసుకొని బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన మహేష్ బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్తమ సేవలకు అరుదైన సత్కారం



అక్కన్నపేట/సిద్ధిపేట ఫిబ్రవరి 04 (అక్షరం న్యూస్)

దిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధిగా, జర్నలిస్ట్ గా నారదాసు ఈశ్వర్ ముదిరాజ్ పాల్గొనడం అభినందనీయం. ఈ మేరకు తనకు గణతంత్ర వేడుకలకు హాజరయ్యే అరుదైన అవకాశం లభించడం పట్ల అక్కన్నపేట తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి గ్రామస్థులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతలమల్లారెడ్డి, చింతల సంజీవ రెడ్డి,కందుల శ్రీనివాస్ రెడ్డి,నక్క బాలయ్య, మిట్టపెల్లి వెంకటయ్య, ఎలసాని వెంకటయ్య, ముద్రబోయిన కొమురయ్య, ఆర్ఎంపీ భూక్య శ్రీనివాస్,బుడిమే సురేష్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు..

## మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్ట ప్రకారం నేరం

- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...
- రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి..
- ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 4/అక్షరం న్యూస్ :

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 15 నుంచి ఫిబ్రవరి 14 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వాహనదారులకు ట్రాఫిక్ ఎస్ఐ కే నరేష్ ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప రాదని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా వేయడం మా అభిమతం కాదని, ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం మొదలైంది :

### కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్ బాదావత్ అనుష...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి/ ఫిబ్రవరి4/అక్షరం న్యూస్ :

మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం మొదలైంది. మండలంలోని ఉమ్మడి చాతకోండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బాదావత్ అనుష బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తూము చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పొంగులేని శ్రీనివాసరెడ్డి అనుచరుడు తూము చౌదరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పొంగులేటి అనుచరుడు తూము చౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబాబు, మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యురాలైన అనుషను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తుము చౌదరి విజ్ఞప్తి చేశారు. నాతో పాటు నడిచిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసానిచ్చారు. తెలంగాణ రాష్ట్రన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారని ప్రజలందరూ ఈ నిరంకుశ బీఆర్ఎస్ పాలనను గద్దెదించి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీకి శ్రీకారం చుట్టారని అన్నారు.

సోనియా గాంధీ ప్రకటించిన ఆరు డిక్లరేషన్ లను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. త్వరలో మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీకి లక్ష్మీదేవి పల్లి మండలం నుంచి అధిక మెజారిటీ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము చౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ గౌస్ భాయ్, ఉమ్మడి చాతకొండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు,మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలు జానాత్నై

- నార్సింగి మున్సిపల్ అక్రమ కట్టడాలపై చర్యలేవి...?
- టీఎస్ బి పాస్ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు...
- నిర్మాణాలు పూర్తవుతున్న ఎటువైపు కన్నెత్తి చూడని సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు...
- అంతా ఆ ప్రజాప్రతిని కనుసన్నల్లో నడుస్తున్నందుకే చర్యలు తీసుకోవడం లేదా...?
- నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణ పనులు చర్యలెప్పుడు అంటే అసహనంగా సమాధానమిస్తున్నారు.





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/

అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంపై కథ కంచికే చేరిందా అంటే అను అనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి... అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. ఓ వైపు కొంతమంది అధికారుల నిర్లక్ష్యం మరోవైపు కొన్ని నిర్మాణాలకు ప్రజాప్రతినిధుల మద్దతుతో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిసిన సంబంధిత అధికారులు మాత్రం వారిపై చర్యలకు సిద్ధపడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నార్సింగి మున్సిపల్ కావడం తో అక్రమ నిర్మాణాలు కూడా అంతే వేగంగా వెలుస్తున్నాయనడం లో ఎలాంటి సందేహం లేదు.. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు స్థానికుల నుండి వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. నిత్యం వేలాది మందితో కిటకిటలాడుతున్న టౌన్ ప్లానింగ్.

### అక్రమ నిర్మాణాలపై రీజనల్ డైరెక్టర్ వచ్చి తనిఖీలు చేసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యమేనా...?

అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ శాఖ రీజినల్ డైరెక్టర్ నరసింహారెడ్డి జనవరి నెల 30వ తేదీన వచ్చి అక్రమ నిర్మాణాలను పరిశీలించారు.

అక్రమ నిర్మాణాలకు అధికారులకు అడిగి తెలుసుకున్నారు అధికారులు వచ్చి కూడా నాలుగు రోజులు అవుతున్న కనీసం ఇప్పటివరకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సాక్షాత్తు మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ వచ్చి పరిశీలించిన క్రమ నిర్మాణాలపై అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వెనక ఆంతర్యం ఏమిటి అని స్థానిక ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

### అధికారుల మౌనం... ఎవరికి లాభాం...?

ఇక్కడ అతి తక్కువ స్థలంలో ఎలాంటి సెట్ బ్యాక్ పార్కింగ్ స్థలం లేకుండా భారీగా ఫంక్షన్ హాల్ నిర్మాణం జరుగుతుంది. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఆకాశాన్ని తాకేలా అంతస్తు నిర్మాణం జరుగుతున్న అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారన్న ఆందోళన స్థానికుల్లో, ఇరుగుపొరుగు నివాసం ఉంటున్న వారిలో మొదలైంది హైదరాబాదులో జరిగిన వరుస అగ్ని ప్రమాదాల నేపథ్యంలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ రకంగా చర్యలకు సిద్ధపడాల్సిన అధికారులు ఏది ఏమైనా మాకేం సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాల పై అధికారులను సంప్రదించగా వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదు. పైగా వారిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనకాడుతున్నారు కూడా తెలపడం లేదు అధికార పార్టీ నాయకుల అండదండలు కారణంగా వారు చర్యలకు వెనుకాడుతున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. వేచి చూడాలి మరి ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులపై కొరడా ఝులిపిస్తారో లేకపోతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో.. వేచి చూడాల్సిందే.

# గెలిచి నెల దాటినా గుర్తింపు పత్రం ఇవ్వక పోవడంలో ఆంతర్యం ఏమిటి?

- మెడికల్ పిట్ ఐన డిపెండెంట్ లకు, జూనియర్ అసిస్టెంట్ లుగా సెలెక్ట్ ఐన ఎక్స్టర్నల్ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను రాజకీయ జోక్యం లేకుండా ఇవ్వాలి.
- రిటైర్డ్ ఐన కార్మికులకు క్వార్టర్ ఖాళీ తో సంబంధం లేకుండా సర్వీస్ గ్రాట్యుటీ చెల్లించాలి.
- రిటైర్డ్ కార్మికులను ఇబ్బంది పెడుతున్న ఎస్టేట్ డిపార్ట్మెంట్ పై చర్యలు తీసుకోవాలి.
- ఏఐటీయుసి కార్యకర్తల సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకుల డిమాండ్.

గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్బీ

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి నెల దాటినా ఏఐటియుసి కి గుర్తింపు పత్రం ఇవ్వకుండా యాజమాన్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని, వెంటనే గుర్తింపు పత్రం ఇచ్చె విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కారుణ్యం ద్వారా అన్ పిట్ ఐన కార్మికుల డిపెండెంట్ లకు మెడికల్ పిట్ ఐనప్పటికీ వీటిసి కి పంపేందుకు ఉద్యగ నియామక పత్రాలు నాలుగు నెలలు గడిచినా ఇవ్వలేదని , వీరికి నియామక పత్రాలు ఇవ్వాలని సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘం జనరల్ మేనేజర్ లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, కాని ఇస్తామని ప్రకటన చేసి ప్రభుత్వం తో ఇప్పించాలని రాజకీయ జోక్యాన్ని కల్పిస్తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా నిరుద్యోగులు సింగరేణిలో క్లర్కులు, కెమిస్ట్రులు ఇతర ఉద్యోగాల నియామకాల్లో సెలెక్ట్ చేసి ఒకరోజు డ్యూటీ చేసిన తరువాత ఆర్డర్ కాఫీ వాపసు తీసుకొన్న యాజమాన్యం ఇంతవరకు ఇవ్వకపోవడంపై ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. నియామక పత్రాలు ఇవ్వడం లో ఆలస్యం ఎందుకు జరుగుతుందో ఆరాతీస్తే సుమారు 600 పై చిలుకు ఉద్యోగాలు ప్రభుత్వంతో ఇప్పించాలని యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని తెలిసిందని, ఇది సరైన విధానం కాదని వారన్నారు . సింగరేణిలో మళ్లీ రాజకీయ జోక్యం పెరిగిపోతుందని వారు ఆరోపించారు. ఆర్జీ వన్ లో రిటైర్డ్ కార్మికులను క్వార్టర్ ఖాళీ పేరుతో షెడ్డు ఉందనే కారణం తో క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఎస్టేట్ డిపార్ట్మెంట్ అధికారులు రిటైర్డ్ కార్మికులకు సర్వీస్ గ్రాట్యుటీ ఇవ్వకుండా నెలల తరబడి జాప్యానికి కారణమౌతున్నారని వారు ఆరోపించారు. వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా, గ్రాట్యుటీ చెల్లించకుండా అడ్డుకుంటున్న ఎస్టేట్ అధికారుల పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. గుర్తింపు సంఘంగా ఏఐటీయుసి గెలిచింది కార్మిక సంక్షేమం కోసం, సంస్థ పరిరక్షణ కోసమని కార్మికుల సమస్యల పరిష్కారం లో యాజమాన్యం ఇబ్బందులు పెడితే గుర్తింపు సంఘం గా చూస్తూ ఊరుకోమని ఉద్యమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, సోహేల్, ఎం.చక్రపాణి, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, ఎన్ రామకృష్ణ రావు, గొడిశల నరేశ్, ఉప్పులేటి తిరుపతి, ఎ. నగేష్, పొన్నాల వెంకటయ్య, సదా మల్లేశ్, ఆరెల్లి రాజేశ్వరరావు, బిట్టి వెంకటేశ్వర్లు, పొన్నాల లక్ష్మి నారాయణ, దాసరి శ్రీనివాస్, చంద్రమోహన్, బండారి శ్రీనివాస్, కొత్త రాజయ్య, తోట హరిప్రసాద్, బోడకుంట కనకయ్య, గంగారపు చంద్రయ్య, శనగల శ్రీనివాస్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఎన్టీపీసీ క్రృష్ణనగర్ లో దుర్గం నాగేశ్వరరావు ను(తన నివాసంలో )పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ ఠాకూర్

జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇటివలే జరిగిన బిజిగిరి రైల్వే స్టేషన్లో రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో కాలు ను కోల్పో యిన దుర్గం నాగేశ్వరరావు. ?? నాగేశ్వరరావు కు, కుటుంబ సభ్యులకు నేనున్నా నని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ భరోసా కల్పించారు



## విగ్రహం శ్రీనివాస్‌గౌడ్ మ్యారేజ్ డే వేడుకలు...



**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట, ఫిబ్రవరి03 (అక్షర న్యూస్):** మాజీ కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మెన్,విగ్రాం శ్రీనివాస్ గౌడ్, దంపతుల పెళ్లి రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పెండ్లి రోజు సందర్భంగా స్వర్గీయ విగ్రాం రామా గౌడ్ విగ్రహానికి పూలమాల లు వేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.. అనంతరం తల్లి ఆశీస్సులు తీసుకున్నారు.

## ఆధ్వానికి భారత రత్న పురాష్కారం హర్షనీయం..

**- బిజెపి మండల అధ్యక్షులు కోణం విట్టల్**




**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట, ఫిబ్రవరి04(అక్షరం న్యూస్):** మాజీ ఉప ప్రధాని అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ హర్షం వ్యక్తం చేశారు. పెద్ద శంకరంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో . భారతదేశ మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షులు కోణం విఠల్ ప్రెష్మీట్ లో మాట్లాడారు. లాల్ కృష్ణ అద్వానీ భారతీయ జనతా పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.. అయోధ్యలో రామాలయం నిర్మించాలని దేశవ్యాప్తంగా రథయాత్ర చేపట్టారని వివరించారు.. రామ జన్మభూమి ఉద్యమానికి రాజకీయ రూపును తీసుకొచ్చాడని .. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.. బిజెపిని రెండు సీట్ల నుంచి అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత కూడా ఆయనకే చెందుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభాకర్ గౌడ్ కలిసిన గౌడ సంక్షేమ సంఘం నాయకులు

**- ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన గౌడ సంక్షేమ సంఘం మండల నాయకులు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట అక్షరం న్యూస్/ ఫిబ్రవరి ౦4 :** మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పులి లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల గౌడ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ తదితరులు కలిసి ఈనెల 11న ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించే గౌడ సోదరుల ఆత్మీయ సమావేశానికి రావాలని ఆహ్వానించారని మండల అధ్యక్షుడు గంట కార్తీక్ గౌడ్ పేర్కొన్నారు. మంత్రిని కలిసిన కార్యక్రమంలో కోల నారాయణ గౌడ్, మర్తన్నపేట లక్ష్మణ్ గౌడ్, నిమ్మల వేణు గౌడ్, పందిర్ల సాయిరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎల్లారెడ్డికి రానున్న కేటీఆర్



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి4 /అక్ష రంన్యూస్:**ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి సిరి సిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారా వు హాజరవుతున్నట్లు ఎల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ పట్టణఅధ్యక్షుడు ఆదిమూలంసతీష్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వికేవి ఫంక్షన్ హాల్లో నేటిమధ్యాహ్నం 2గం టలకు సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఆ యన అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్ని కల్లోపార్టీ అనుసరించాల్సిన విధి విధానాల పైమాజీ ఎంఎల్ఏ జాజాల సురేందర్ జహీ రాబాద్ పార్లమెంటు సభ్యుడు బిబిపాటిల్ తో కలిసి పలుసూచనలు చేయనున్నారని పేర్కొన్నారు ఎల్లారెడ్డి నియోజకవర్గముఖ్య నాయకులతోపాటు మాజీ సర్పంచులు ఎం పీటీసీలుఎంపీపీలు జడ్పీటిసిలు మాజీ ఏ ఎంసి అధ్యక్షులు డైరెక్టర్లు సొసైటీ అధ్యక్షు లు డైరెక్టర్లు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు గ్రామ అధ్యక్ష కార్యదర్శు లు రైతుబంధుమాజీ అధ్యక్షులు మండల పట్టణ అధ్యక్ష కార్యదర్శులతో పాటు పార్టీ ముఖ్య నాయకులుకార్యకర్తలు హాజరుకా వాలని సూచించారు

## ఉత్తమ సేవకురాలిగా గొలివాడ చంద్రకళ

**- అవుట్ స్టాండింగ్ సోషల్ ఇంపాక్ట్ అవార్డు**




**జ్యోతి నగర్ ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఆదర్శవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన గోలివాడ చంద్రకళ అవుట్ స్టాండింగ్ సోషల్ ఇంపాక్ట్ అవార్డులి ను అందుకున్నారు. మంచిర్యాలలోని నస్పూర్ లో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో, చంద్రకళను జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ(జేసీఐ) ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా చంద్రకళ పర్యావరణం మీద చేస్తున్న సేవలను గుర్తించి, అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అవార్డు గ్రహిత చంద్రకళను పలువురు అభినందించారు. గతంలో కూడా వివిధ అంశాలలో చంద్రకళ అనేక అవార్డులు సాధించారు.

# సీనియర్ జర్నలిస్టుకు విశిష్ట ప్రతిభ అవార్డు ప్రదానం

**- సర్టిఫికెట్,మేమొన్టోలతో శాలువ కప్పి ఘనంగా సత్కారం**
**- మంచిర్యాల జెసిఐ-ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ**

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,ఫిబ్రవరి4(అక్షరం న్యూస్):సమాజ శ్రేయస్సుతోపాటు అందరి మంచి కోరుతూ గత-25 సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో విశేషమైన సేవలందిస్తున్నా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్ కు జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్- జెసిఐ సంస్థ విశిష్ట ప్రతిభ అవార్డు బహుమతి ప్రధానం చేసింది.ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిసిసి నస్పూర్ పరిధిలో గల నరసయ్య భవనంలో ఆదివారం జే సి ఐ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జేసీఐ 3వ ఇన్స్టాలేషన్ సిరోమణి సెమినార్ పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులు- ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఆర్టీవో -ఎం వి ఐ వివేకానంద రెడ్డి,జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కౌశిక్ వెంకటరమణ అలాగే జే సి ఐ రాష్ట్ర జిల్లా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.ముఖ్యంగా జెసిఐ జిల్లా చైర్మన్ ఆరుముళ్ళ రాజు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేష్ నాయకత్వంలో ఈరోజు జరిగిన సెమినార్ కార్యక్రమంలో వివిధ రంగాలలో గొప్పగా రాణించి మంచి సాంఘిక సేవలందిస్తున్న ఉద్యోగులు కళాకారులు జర్నలిస్టులు వ్యాపారస్తులు టీచర్లు తదితర విభాగాలలో పనిచేస్తున్న సేవకులు,దాతలకు శాలువాలు కప్పి మెడలో పూలదండలు వేసి సర్టిఫికెట్లతో పాటు మెమొంటోలు-అవార్డులు సైతం బహుమతిగా ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జె సి ఐ సంస్థ రాష్ట్ర జిల్లా ప్రతినిధులు మాట్లాడుతూ..1996లో జర్నలిస్టు వృత్తిలో అడుగుపెట్టిన కలువల శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టు వార్తల ద్వారా నిజాలను నిర్భయంగా తెలుపుతూ అన్ని వర్గాల ప్రజలు అందరికీ అండదండలుగా ఉంటున్నట్లు తెలిపారు.క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా సాంఘిక సేవలు కూడా మానవతా దృకదంతో తోటి వారికి సహాయం చేయాలనే సంకల్పంతో ఆయన సేవలందిస్తున్నట్లు తెలిపారు.అలాగే జర్నలిజంలో నిజాలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టు శ్రీనివాస్ చేస్తున్న సేవలను గౌరవించి సత్కరించినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జెసిఐ సంస్థ ప్రతినిధులు సభ్యులు సన్మాన గ్రహీతలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా..

**- పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు**
**- ఫోటోగ్రాఫర్లకు పరివార్ కార్డుల పంపిణీ**

**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 4 అక్షరం న్యూస్:** జిల్లాలోని ఫోటోగ్రాఫర్ ల సంక్షేమానికి కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం స్థానిక నందన గార్డెన్ లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల మేళాకు ముఖ్య అతిథి గా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సౌకర్యార్థం ఫోటో భవ నిర్మాణానికి కృషి చేస్తానని, 15 రోజుల్లోనే 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లకు కుటుంబ భరోసా పథకం ద్వారా అండగా ఉంటున్నామని అన్నారు. కుటుంబ భరోసా ద్వారా మరణించిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందిస్తున్నామని అన్నారు.ఫోటోటెక్ చీఫ్ అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు వృత్తిలో ఖర్చు చేసే ప్రతి రూపాయి మీద డిస్కౌంట్ లభిస్తుందని, జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు కెనాన్ మెంటర్ భూపాల్ కెమెరాల పై,నూతన టెక్నాలజీ లో మెళుకువలు నేర్పించారు. అనంతరం మోడల్ షూట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయకుమార్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఫోటోటెక్ టీం ఓం ప్రకాష్,జూలూరి మధు,జిలా కార్యవర్గ సభ్యులు,14మండలాల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి లతో అధిక సంఖ్యలో ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.




# సత్యసాయి బాలవికాస్ విద్యార్థులచే తండూ లార్చన పూజలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా సత్యసాయి సేవా సంస్థ ద్వారా జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో ఆదివారం శాస్త్రోక్తంగా బాలవికాస్ విద్యార్థులచే తండ్రులార్చన ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించారు.సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ హకిం విశ్వప్రసాద్ మాట్లాడుతూ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులలో ఆధ్యాత్మిక సృజనాత్మక సుగుణాలు అలవర్చుకొనుటలో ముందంజ ఉండాలని,బాబా వారు సూచించిన ప్రేమ,సేవాతత్పరణలతో మానవాళికి,పకృతికి సేవలు అందించాలని అన్నారు.నాగర్ కర్నూల్ లోని సత్యసాయి మందిరం,పాత మార్కెట్ యార్డ్ శివాలయం,గ్లోబల్ పాఠశాలలో నిర్వహిస్తున్న బాల వికాస్ విద్యార్థులు,ఉయ్యాలవాడ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న బాల వికాస్ విద్యార్థులచే సామూహికంగా ప్రత్యక్షంగా వేదమంత్రోచ్చరణలతో పూజలు ప్రారంభించి,సాయి గాయత్రి అష్టోత్తర నామాలతో సామూహికంగా విద్యార్థులచే తాండూలార్చన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ నిర్వహించారు.ప్రత్యేక పూజలతో విద్యార్థులలో బాబా వారి కృపాకటాక్షాలు సిద్ధిస్తాయన్నారు.గురు బలం పెరగడంతో జన్మరీత్యా గురు బలం పెరగడంతో,విద్యాభ్యాసం,ఐశ్వర్య అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.చిన్ననాటి నుండే ఆధ్యాత్మికత అలవాటు అవుతుందన్నారు. అనంతరం సామూహిక భజనలు నిర్వహించారు స్వామి వారికి నివేదించిన ప్రత్యేక ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్న బాలవికాస్ గురువులు రాఘవేందర్,రవికుమార్,అరుణ,సువర్ణ సుప్రజా, లలిత ,సుజాత,శివమ్మ, సేవాదళ్ కోఆర్డినేటర్ కొండూరు విజయభాస్కర్,సాయి యువత రాజు, బాలవికాస్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుద.



# ప్రజల జీవనోపాధిపై అనాగరిక దాడులు చేస్తున్న మోడీ ప్రభుత్వం

**- ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఏం. నరసింహ .**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 4(అక్షరం న్యూస్):** దేశం కోసం శ్రమిస్తున్నకార్మిక, రైతుల జీవితాలు మరియు జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుందని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఏం. నరసింహ ఆరోపించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలనీ కోరుతూ నాగర్ కర్నూల్, కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం లో నాగర్ కర్నూల్,జిల్లా కార్మిక, ఉద్యోగ, సంఘాల రైతు వ్యవసాయ కార్మిక ఐక్య కార్యాచరణ కమిటీ ఆదివారం, నాగర్ కర్నూల్ జిల్లా సదస్సు ను నిర్వహించింది. ఈ సదస్సులో మారేడు శివశంకర్ (ఏఐటీయూసీ)ఆర్, శ్రీనివాసులు(సి.ఐ.టి.యు), ఏఐటియుసి జిల్లా సహాయ చిన్నపాగ శ్రీనివాసులు, ,,(ఏఐటీయూసీ,), గ్రామపంచాయతీ యూనియన్, జిల్లా అధ్యక్షులు పెరుమల్ల శంకరయ్య, ఏం శ్రీనివాసులు( రైతు సంఘం), చింత ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం ఆంజనేయులు (ఏ.ఐ.టి.యు.సి) లు అధ్యక్షవర్గంగా, మారేడు శివశంకర్ (ఏఐటీయూసీ), ఆంజనేయులు సిఐటియు వ్యవహరించారు, ఈ సందర్భంగా హెచ్ ఆనంద్ జి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేసి, కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చివేసింది ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నల్ల కోడ్లతో దేశంలోని కార్మికులంతా హక్కులు, సామాజిక భద్రతను కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేసాడని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ కళ్ళు తెరిపించేందుకు కార్మికులు, రైతులు కలసి ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని, సామాన్య ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక/గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని మారేడు శివశంకర్ కోరారు. మాట్లాడుతూ ప్రజా ఆస్తులను దోచుకోవడం తోపాటు దేశ ప్రజలను దగా చేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి పని చేస్తుందని మండిపడ్డారు. ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల నల్ల కార్మిక చట్టాలు తెచ్చి కార్మికుల హక్కులను, భద్రతను కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం కాలరాస్తోందని తెలిపారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించకుండా వారిని మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు.ద అన్ని ప్రభుత్వరంగ సంస్థలతోపాటు రక్షణ వంటి వ్యూహాత్మక రంగాన్ని ప్రైవేటీకరించడం తీవ్రమైన ఆందోళనలను కలిగిస్తుందన్నారు. భరత్ మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక/ గ్రామీణ బంద్ కు కేంద్ర కార్మిక సంఘాల పిలుపుకు ఏ.ఐ.యు.టి.యు.సి పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సదస్సులో ఏఐటీయూసీ హమాలీ కార్మికులు బాలస్వామి యాదగిరి శివ సెంట్రింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల పిరు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సైదాపూర్ మండల చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడిగా చిదురాల రాజ్ కుమార్



**కరీంనగర్,సైదాపూర్,ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్):** సైదాపూర్ మండల చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడిగా చిదురాల రాజ్ కుమార్ ని రాష్ట అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ నియమించినట్ల హుజురాబాద్ నియోజక వర్గ అధ్యక్షుడు కుడికాల సాయి తెలిపారు.తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో జిల్లా కమిటీ,మండల కమిటీల నియామకం లో భాగంగా కరీంనగర్ జిల్లా సైదాపుర్ మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నవ యువ కిషోర్ సివిల్ ఇంజనీరింగ్ పట్టభద్రులు చిదురాల రాజ్ కుమార్ తెలంగాణ చేనేత ఐక్య వేదిక సైదాపూర్ మండల అధ్యక్షులు గా తెలంగాణ ఐక్యవేదిక చేనేత రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఆదివారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ... తెలంగాణ చేనేత ఐక్య వేదిక ద్వారా చేనేత కార్మికుల సంక్షేమం కోసం పద్మశాలి జాతి చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.తన నియమకం కోసం కృషి చేసిన రాష్ట్ర ప్రచార కార్యదర్శి జడల చిరంజీవి కి హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు కుడికాల సాయికి కృతజ్ఞతలు తెలిపారు.

## చెకుముకి లో సత్తా చాటిన వివేకవర్ధిని విద్యార్థులు...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 4/అక్షరం న్యూస్:**చెకుముకి రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ లో మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆదివారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు.జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను శనివారం జిల్లా అధ్యక్షకార్యదర్శులు బ్రహ్మం,దయానంద్,ముఖ్య అతిధి జాయింట్ కలెక్టర్ డేవిడ్ రాజ్,అతిథులు నెహ్రూ రాథోడ్,వెంకట్రాములు,డా.అనిల్ గుప్త ఆధ్వర్యంలో మహబూబాబాద్ లో నిర్వహించారు.ఈ టాలెంట్ టెస్ట్ లో శ్రీ వివేకవర్ధినీ విద్యార్థులు చెరుకు హార్షిని,సయ్యద్ అర్షియా,బీరెల్లి ఓం సాయి లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ చిర్ర నరేష్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు...

## అర్చక సామ్రాట్ అవార్డుకు ఎంపికైన నందిగామ పుల్లయ్య శర్మ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 4 :** గత గత 20 సంవత్సరాలుగా మండల కేంద్రంలోని స్టేషన్ అవల గల శివాలయంలో అర్చకులు నందిగామ పుల్లయ్య శర్మ అందిస్తున్న సేవలకు గాను సర్ సివి రామన్ అకాడమీ,రుద్రాక్ష సేవా సంస్థ వారు నందిగామ పుల్లయ్య శర్మను అర్చక సామ్రాట్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఆదివారం తిరుమల తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గల శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆడిటోరియంలో నందిగామ పుల్లయ్య శర్మ అర్చక సామ్రాట్ అవార్డును అందుకున్నారు.ఈ అవార్డు రావడం పట్ల మండల కేంద్రంలోని పలువురు ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## పార్లమెంట్ ఎన్నికల హుస్నాబాద్ ఇన్చార్జిగా సురేష్

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే పార్లమెంట్ ఎన్నికల హుస్నాబాద్ నియోజకవర్గ, యువజన కాంగ్రెస్ ఇన్చార్జిగా మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిదురాల సురేష్ ను నియమించారు. ఈ మేరకు ఆదివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసినట్లుగా, పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.


## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 4/అక్షరం న్యూస్:** కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్లో ఆదివారం నాడు 2005-06 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..పాజిటివ్ దృక్పథంతో మెలగాలని,అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందని అన్నారు.అనంతరం హెచ్ఎంతోపాటు ఆ బ్యాచ్ బోధించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్,లక్ష్మినారాయణ, వాణి, సూర్యప్రకాష్,బండి లక్ష్మణ్,బండారు మధు లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బైరబోయిన అశోక్,గుండు శ్రీకాంత్,అల్వాల కుమార్,దాసరి కుమార్, చక్రధర్,గణేష్,మైబెల్లి,పెసర ఖాసీం,ఆరెందుల నరేష్, ఆకుతోట వెంకటేశ్వర్లు,రాసాల అశోక్,నాగెల్లి శ్రీనివాస్, మాసాడి సంతోష్,వేముల సుధాకర్,డొనికల రాజు తదితరులు పాల్గొన్నారు...

## కల్మషం లేని పొన్నం ప్రభాకర్ మీద కారు కూతలా...?

**- బహుజనుల బిడ్డ మంత్రి అయ్యాడని ఓర్వలేకనే సోషల్ మీడియాలో దిగజారుడు ప్రచారాలు**
**- పొన్నం పై తప్పుడు చేష్టలకు పాల్పడితే సహించేది లేదు**
**డిసిసి అధికారప్రతినిధి: దాసరి ప్రవీణ్ కుమార్ నేత**



**కరీంనగర్ /చిగురుమామిడి/ ఫిబ్రవరి 04 (అక్షరం న్యూస్):** కల్మషం లేని రవాణా, బిసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పై ఆయన వ్యక్తిత్వం పైన అసత్య ప్రచారాలు, కారుకూతలు మానుకోవాలని డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక వేదిక మీద జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలతో దురుసుగా ప్రవర్తించారని పొన్నం ప్రభాకర్ మీద అసత్య ప్రచారాలకు తెరలేపి చేస్తున్న పిచ్చి ప్రచారాలు సరికాదని దాసరి ప్రవీణ్ నేత హితవు పలికారు. నమ్మిన కార్యకర్తలకు అండగా నిలుస్తూ కార్యకర్తలతో ప్రేమగా ఉండే మంత్రి పొన్నం అభిమానంతో స్టేజ్ పైన కార్యకర్తలను వారితో ఉన్న చనువుతో సరదాగా వ్యవహరించిన తీరుపైన ఇలాంటి ట్రోలింగ్స్ మానుకోవాలన్నారు. పొన్నం పై తప్పుడు చేష్టలకు పాల్పడితే ఊరుకునేది లేదని ఎవరైన సరే తగిన బుద్ధి చెప్తామని దాసరి ప్రవీణ్ కుమార్ నేత హెచ్చరించారు.

# సాంఘిక సేవకులను విశిష్ట ప్రతిభ అవార్డులతో సన్మానించిన జెసిఐ







**- 60 మందికి సర్టిఫికెట్,మెమొంటో లతో శాలువ కప్పి ఘనంగా సత్కారం**
**- విశిష్ట అతిథి ఆర్టీవో వివేకానంద రెడ్డి,ముఖ్య అతిథి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ**
**- మంచిర్యాల జెసిఐ-ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 3వ ఇన్స్టాలేషన్ సిరోమణి ప్రోగ్రాం**
**- జేసిఐ మంచిర్యాల చైర్మన్ ఆరుముల్ల రాజు ప్రకటన**



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,ఫిబ్రవరి-4(అక్షరం న్యూస్):** జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్- జెసిఐ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్నా అభివృద్ధి,శిక్షణ తరగతులు,మంచిగా అందిస్తున్న సేవలు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాయని మంచిర్యాల ఆర్టీవో- ఎం వి ఐ వివేకానంద రెడ్డి, జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ వెంకటరమణ అన్నారు.ఆ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిసిసి నస్పూర్ పరిధిలో గల నరసయ్య భవనంలో ఆదివారం జే సి ఐ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జేసీఐ 3వ ఇన్స్టాలేషన్ సిరోమణి సెమినార్ పెద్ద ఎత్తున నిర్వహించారు.ఆ కార్యక్రమానికి విశిష్ట అతిధులు- ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఆర్టీవో -ఎం వి ఐ వివేకానంద రెడ్డి,జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కౌశిక్ వెంకటరమణ హాజరైనారు.అలాగే జే సి ఐ రాష్ట్ర జిల్లా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.ముఖ్యంగా జెసిఐ జిల్లా చైర్మన్ ఆరుముళ్ళ రాజు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేష్ నాయకత్వంలో ఆరోజు జరిగిన సెమినార్ కార్యక్రమంలో వివిధ రంగాలలో గొప్పగా రాణించి మంచి సాంఘిక సేవలందిస్తున్న ఉద్యోగులు కళాకారులు జర్నలిస్టులు వ్యాపారస్తులు టీచర్లు తదితర విభాగాలలో పనిచేస్తున్న సుమారు 60 మంది సేవకులు,దాతలకు శాలువాలు కప్పి మెడలో పూలదండలు వేసి సర్టిఫికెట్లతో పాటు మెమొంటోలు-అవార్డులు సైతం బహుమతిగా ప్రధానం చేశారు.ఆ కార్యక్రమంలో ముందుగా జేసీఐ మంచిర్యాల నూతన అధ్యక్షుడి గా జేసీ డాక్టర్ వెంకటేష్ పాలకుల ఎన్నుకోవడం జరిగింది. అయితే గత సంవత్సరాలో జెసిఐ మంచిర్యాల అధ్యక్షులుగా ఉన్న జేసీ రాజు అరుమూళ్ళ తన చేతుల మీదుగా జేసిఐ ఇండియా కాలర్,గ్యావెల్ తో బాధ్యతలను వెంకటేష్ కు అప్పగించడం జరిగింది.ఆ కార్యక్రమం లో జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్-జె సి ఐ జోన్ ప్రెసిడెంట్ గోవింద్ కనకని,జోన్ జెడ్ విపి ఆయుష్ సరోగి,జేసీ గెస్ట్ అఫ్ హానర్ గా కంపటి అనిల్ కుమార్, విశిష్ట అతిధిగా మంచిర్యాల ఆర్టీవో శ్రీ వివేకానంద రెడ్డి, ముఖ్య అతిధిగా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కె.వెంకట రమణ హాజరై ప్రసంగించారు.ఆ సందర్భంగా మాట్లాడుతూ..జేసిఐ సంస్థ నాణ్యతకు,నాయకత్వనికి ఎంతో మంది వ్యాపార వేత్తలను తయారు చేయడంతో పాటు, ట్రైనర్స్ ను, స్పీకర్లను తయారు చేసే అతి పెద్ద సంస్థ జేసీఐ మాత్రమే అని గొప్పగా కొనియాడారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ఆ సెమినార్ ప్రోగ్రాం కు విచ్చేసిన అనేక విభాగాలలో వివిధ హొదాలలో పనిచేస్తున్న సుమారు 60 మంది సాంఘిక సేవకులను ప్రభుత్వ సింగరేణి ఉద్యోగులు వ్యాపారస్తులు కళాకారులకు సర్టిఫికెట్లు మెమొంటోళ్లు ప్రధానం చేయడంతో పాటు మెడలో పూలదండలు వేసి శాలువాలు కప్పి అందర్నీ గౌరవంగా సత్కరించడం జరిగింది.

# మోడీ విధానాలు మార్చుకోకపోతే ప్రభుత్వాన్ని మార్చుడమే



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 04 అక్షరం న్యూస్:** ప్రధాని మోడీ తన పరిపాలనా విధానాలు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని మార్చేడేనని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు కార్మిక ఉద్యోగ సంఘాల జిల్లా సదస్సు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించారు సదస్సులో పాల్గొన్న ఎఐటియుసి సిఐటియు హెచ్ఎంఎస్ ఐఎఫ్టియు టిఎన్టియుసి ఏఐఎఫ్టియు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి సునీల్ ఎరవెల్లి ముత్యంరావు రమేష్ కే.విశ్వనాథం బి.అశోక్ తోకల రమేష్ కంది చంద్రయ్య రాములు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మార్చుకోకపోతే నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపేందుకు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పేద సామాన్య ప్రజానీకం సిద్ధం కావాలని కోరారు కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయరాదని అన్నారు వ్యవసాయ రంగాన్ని కార్పోరేటర్లకు అప్పజెప్పే విధానం మానుకోవాలని హితవు పలికారు.

ఈ సదస్సులో వివిధ సంఘాల నాయకులు వేల్పుల కుమారస్వామి జి.సత్యనారాయణ రెడ్డి సతీష్ ఎస్. రవీందర్ భీమయ్య ఎరవెల్లి ముత్యంరావు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి పనులు

**- మాజీ ఎమ్మెల్యే రసమయి**



**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 04 (అక్షరం న్యూస్):** మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడుతూ..... తాను ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో ప్రత్యేక నిధులతో నియోజకవర్గంలోని గ్రామాలలో చాలావరకు గ్రామపంచాయతీ భవనాలు, కుల సంఘాల భవనాలు, మహిళా సంఘ భవనాలు, సిసి రోడ్లు వంటి మౌళిక వసతులకు సంబంధించిన పనులు కొన్ని గ్రామాల్లో 90శాతం,కొన్ని గ్రామాల్లో 80శాతం వరకు పూర్తి చేయడం జరిగిందన్నారు.కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్ ఉన్నప్పుడు ప్రతీ నియోజకవర్గానికి ఐదు కోట్ల రూపాయలు గ్రామాల అభివృద్ధికై కేటాయించారని, ప్రస్తుతం బండి సంజయ్ ఎంపీగా ఉండి మానకొండూర్ నియోజకవర్గంలో ఉన్న 146 గ్రామాలకు తన నిధులలో ఒక్క రూపాయి కూడా గ్రామ అభివృద్ధికి పెట్టలేదని, ఎన్నిసార్లు కోరినా కూడా గ్రామానికి నిధులను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడున్న విపత్కర పరిస్థితులలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రతిపక్షంగా ఉంది కాబట్టి పార్లమెంటులో ప్రశ్నించే గొంతు అవసరం ఉన్నదని ప్రజలు ఏ మార్పు అయితే కోరుకున్నారో ఆ మార్పు రావాలంటే కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్ గెలిస్తేనే ఆ మార్పు వస్తుందని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ప్రజల అభివృద్ధికై పోరాడే పార్టీ కాబట్టి పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఎన్నికల్లో సంయుక్తం కావాలనే ఉద్దేశంతో సోమవారం అలుగునూరులోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేశామని ఈ సమావేశంలో కార్యకర్తలకు దశాదిశలు నిర్దేశించడానికి మాజీ మంత్రి హరీష్ రావు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ హాజరవుతారని కాబట్టి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ తప్పకుండా సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, స్థానిక జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మానకొండూర్ తాజా మాజీ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, మాజీ ఉప సర్పంచ్ నెల్లి మురళి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,శాతరాజు యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతకోటపాడు మహిళా సర్పంచ్‌కు ఘన సన్మానం..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్):** రఘునాధపాలెం మండలం కోటపాడు గ్రామపంచాయతీ రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత మహిళా సర్పంచ్ బాతుల రమణ- సుధాకర్ యాదవ్ దంపతులను అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోడిలో వెంకన్న లు ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ భర్త ప్రోత్సాహంతో మహిళా సర్పంచుగా గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మచ్చలేని సర్పంచ్ గా ప్రజలకు దగ్గరుండి ప్రజా సేవ చేసినందుకు, జిల్లాకు ప్రకటించిన ఏడుగురు ఉత్తమ సర్పంచులలో యాదవ కులానికి చెందిన మహిళకు ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ వారు చేసినఒత్తిళ్లకు లొంగి పోకుండా భయపడకుండా , ఎన్ని అడ్డంకులు ఎదురైనా తట్టుకుని నిలబడటం చాలా గర్వంగా ఉందని వక్తలుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రమణ, బరిగల ఉపేందర్, గొర్రెల సంఘం అధ్యక్షులు చంద్రకాని వెంకన్న, బాతుల మహేష్, కటారి సతీష్, జాల చిన్న లింగయ్య మేడబోయిన రమేష్,బాతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు భద్రతా భరోసా కల్పించాలి

- ప్రభుత్వ మేనిఫెస్టో లోని హమాలి సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి
- తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర బాధ్యులు గుంటి సామ్రాజ్యం



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 04 అక్షరం న్యూస్ :** జిల్లాలోని వివిధ సంస్థలు స్థలాలు ప్రదేశాలలో బరువులు బస్తాలు మోస్తూ భద్రత భరోసా లేని జీవితాలు గడుపుతున్న హమాలీ కార్మికులకు ప్రభుత్వం భద్రత భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హమాలి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే హమాలీ గుడ్ షెడ్ కార్యాలయంలో ఆదివారం రోజున రైల్వే హమాలి కోఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ అధ్యక్షతన తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం రాష్ట్ర జనరల్ సెక్రటరీ అన్నిటి వెంకటరెడ్డి రైల్వే హమాలీ సీనియర్ నాయకులు కొంతం శ్రీనివాస్ రెడ్డి న్యాయవాది యూనియన్ లీగల్ అడ్వైజర్ ఉప్పు రాజు మోహన్ రాజశేఖర్ లు హాజరయ్యారు ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు యూనియన్ జిల్లా అధ్యక్షులుగా జంగ సంపత్ ప్రధాన కార్యదర్శిగా కామ భూమయ్య కోశాధికారిగా కొమ్ము మధు ఉపాధ్యక్షులుగా చిలువేరు శంకర్ సదయ్య బత్తుల శ్రీకాంత్ కార్యదర్శులుగా పాలేటి వెంకటేష్ పిడుగు రవి గట్టయ్య కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర బాధ్యులు గుంటి సామ్రాజ్యం మాట్లాడుతూ పెట్టుబడిదారీ వర్గం హమాలీ కార్మికుల దగ్గర శ్రమదోపిడి చేస్తూ హమాలీలకు భద్రత భరోసా కల్పించకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ వలస కార్మికులచే హమాలీ పనులు చేయించుటకు ప్రయత్నం చేస్తున్నారని కార్మికులంతా ఐక్యంగా దీన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలోని హమాలి సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర కార్యదర్శి అన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ హమాలీ యూనియన్ తరపున హమాలీ కార్మికులను సంఘటితం చేస్తూ చైతన్య పరిచేందుకు కృషి చేయగలమని హమాలీ పనుల విషయంలో కాంట్రాక్టర్లు మధ్య దళారుల వినియోగాన్ని రద్దు చేయడానికి హమాలీలందరికీ ఒకే రకమైన పనికి రాష్ట్రమంతటా ఒకే రేటు ఇప్పించడానికి ప్రభుత్వం ద్వారా కృషి చేయగలమని అన్నారు జిల్లా అధ్యక్షులు జంగ సంపత్ మాట్లాడుతూ హమాలీలందరూ బాధ్యతాయుతంగా ఐకమత్యంతో పోరాడితే మన హక్కులనుసాధించుకో గలమని సమాన పనికి సమాన వేతనం అమాలి కార్మికులకు భద్రత భరోసా కల్పించేలా యూనియన్ పాటు పడుతుందని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లాలోని సిడబ్ల్యూసి ఎస్ డబ్ల్యూసి కాట్నపల్లి సుద్దాల 3 ఏఎంసి బజార్ ఐకెపి రైల్వే గూడ్ షెడ్లు తదితర సంస్థలు స్థలాలు వివిధ ప్రదేశాలలో పని చేసే హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ ఘటనలకు తక్షణ స్పందన రౌతు రవి కవిత్వం..

- చెమట పూల తోట' పుస్తకావిష్కరణ సభలో వక్తలు ..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్):** అక్షరాన్ని ఆయుధంగా మలిచి... ప్రజల నాలుకలపై ప్రశ్నలను అతికించి..సమాజంలో జరిగే నిత్య ఘటనలకు తక్షణం స్పందించి రౌతు రవి రాసిన కవిత్వమే చెమట పూల తోట సారాంశమని పలువురు కవులు, రచయితలు, గాయకులు అభిప్రాయం పడ్డారు. ఖమ్మం లోని జెడ్పి మీటింగ్ హాల్ లో ఆదివారం చెమట పూల తోట పుస్తకావిష్కరణ జరిగింది. మేడగాని శేషగిరి అధ్యక్షత న జరిగిన సభలో పుస్తకాన్ని లెనిన్ వేషధారి నూతలపాటి అప్పారావు అవిష్కరించారు. తొలి ప్రతిని విద్యుత్ పోరాట అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ కూతురు కు, సోదరుడికి అందించారు. అనంతరం పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ రౌతు రవి కవిత్వ పద్ధతులను, పటిమను వివరించారు. రవి కవిత్వంలో మానవత్వం పరిమళిస్తోందన్నారు. ప్రశ్నించే తత్వాన్ని నేర్పుతుందన్నారు. ఈ పుస్తకంలో వ్యధార్ధ జీవుల వ్యథలే కవితలుగా ఉన్నాయన్నారు. ఈ సభలో విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ, అరుణోదయ నాగన్న, ప్రముఖ కవులు గోపగాని రవీందర్, నందిగామ రత్నకుమార్, సిరికి స్వామి నాయుడు, మువ్వా శ్రీనివాస్, గడల భాస్కర్, శిరంసెట్టి కాంతారావు, అన్వర్, షు కూర్, జగన్, ఉరిమళ్ల సునంద, రచయిత రౌతు రవి , లెనిన్ శ్రీనివాస్, నామా పురుషోత్తం, రాచమల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ గాయకులు అరుణోదయ నాగన్న, పాగి వెంకన్న, ఆసు ప్రసాద్, .మోదుగు గోవింద్, స్వప్న పాడిన పాటలు అలరించాయి.

# తుమ్మల యుగంధర్ జన్మదినం రోజున అనాథ ఆశ్రమంలో పాలు, పండ్లు, అన్నదాన కార్యక్రమాలు...





**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని 30వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు అర్వపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లీ బాబు యాదవ్ చేతుల మీదుగా తుమ్మల యుగంధర్ జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరుణగిరి జ్యోతి నివాస్ ప్రాంగణంలోని అనాథ పిల్లలు వికలాంగులు , మూగవారు సమక్షంలో కేక్ కట్ చేసి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ తండ్రికి తగ్గతనయుడుగా, యంగ్ డైనమిక్ లీడర్ గా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తుమ్మల అనే పదం ఖమ్మం జిల్లాకు ఒక బ్రాండ్ అని మల్లి బాబు యాదవ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీను, కీత శ్రీనివాస్, పోనేబోయిన సాయి, ధారావత్ శివకుమార్, భూక్యా నాగేంద్రబాబు,మేకల మహేష్, గుగులోతు రవి, మల్లికార్జున్ కమలా వేణు, గౌతమ్, పత్తిపాక వంశీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తక్కలపల్లి రవీందర్రావు



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం /ఫిబ్రవరి 4 అక్షరం న్యూస్ :** మండలంలోని బుధరావుపెట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి ప్రభాకర్ తల్లి బండి భారతమ్మ మరణించగా వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావులి

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ ఖానాపురం మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న సీనియర్ నాయకులు గట్ల సుదర్శన్, %౦౧% చాంద్ పాషా, ఖాసీం, నాగేశ్వరరావు,సలీం, బుధరావుపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొలకల మురళి, మహేష్, శివ ,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదులు నాయక్..



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండలంలోని గద్దలగూడెం గ్రామపంచాయతీకి చెందిన మాజీ వార్డు మెంబర్ గాలి నాగేశ్వరరావు కుమార్తెలకు చెవులకుట్టు వేడుక కార్యక్రమం ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాధావత్ సైదులు నాయక్ హాజరై ఆ చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని చిన్నారులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతూ బాలు, చల్లగొండ్ల రమేష్, చీకటి కృష్ణ, నరసింహారావు, గుడిపుడి రాజేశ్వరరావు, పాల్గొన్నాను.

# ధాబాలో మద్యం గ్యాంగ్ హల్చల్...



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 4 /అక్షరం న్యూస్ :** దాబాలో అర్ధరాత్రి వరకు మద్యం సేవించడం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించటం ఇదేంటని అడిగిన వారిపై దాడి చేయటం పరిపాటిగా మారింది పోలీసులు పటిష్ట నిఘ పెట్టిన అగంతకులు తప్పించుకోవటం మామూలుగా మారింది. దాబాలో మద్యం స్టఫ్ తిని బిల్లు ఇవ్వమంటే ఎదురు తిరిగి నిర్వాహలపై దాడి చేసిన ఘటన ఖమ్మం రూరల్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద రమేష్ దాబా 2లో ఖమ్మం రేవతి సెంటర్ చెందిన పలువురు యువకులు మద్యం తాగి స్టఫ్ తిని 4000 బిల్ చేశారు. నిర్వాహకులు బిల్లు ఇవ్వమని అడిగితే వారిపై దాడికి దిగారు. ఇదే టైంలో తెల్దారు పల్లి కి చెందిన రాంబాబు ఉపేందర్కూడా రోటీలు తింటున్నారు దాడికి దిగిన సందర్భంలో గ్యాంగ్ వచ్చి రాంబాబు పై పడటంతో గొడవ మొదలైంది. రాంబాబు ఉపేందర్ లపై కూడా ప్రతి దాడికి దిగారు. ఈ దాటిలో రాంబాబు తలకు గాయం అయింది. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై సురేష్ సంఘటన స్థలానికి వచ్చి గ్యాంగ్ అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. స్టేషన్ ముందు రేవతి సెంటర్ కి చెందిన యువకులు మరో 20 మంది వచ్చి నానా ఐరానా సృష్టించారు. ఎస్సై సురేష్ వారించి ఇరువర్గాలను నచ్చజెప్పి శాంతింప చేశారు. రాంబాబు నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు రేవతి సెంటర్ కు చెందిన ఆరుగురు పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి క్షతగాత్రులైన రాంబాబు ఉపేందర్ ను ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ గమనించిన గ్యాంగ్ ఒక్కసారి 50 మంది పైగా హాస్పిటల్లో ఉన్న వారిపై దాడికి దిగారు. అక్కడే ఉన్న ఎస్ఐ సురేష్ పై కూడా గ్యాంగ్ దాడికి దిగింది. తెల్దారుపల్లి కి చెందిన యువకులపై దాడి చేయాలని ప్రయత్నించగా అడ్డుకున్న ఎస్ఐ సురేష్ కు తలకు చేతికి గాయాలయ్యాయి ఎస్ఐ సురేష్ సంఘటన స్థలంలో లేకపోతే ప్రాణ నష్టం జరిగేదని పలువురు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ధైర్యంగా ఎదురుగా నిలబడి మద్యం మత్తులో ఉన్న గ్యాంగ్ ను నిలవరించడంలో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అడ్డుకున్న ఎస్ఐ సురేష్ ధైర్య సాహసాలను పలువురు కొనియాడుతున్నారు. రేవతిసెంటర్ గ్యాంగ్ కోసం పోలీసులు గాలించగా ఇప్పటికే 13 మంది అదుపులోకి తీసుకున్నట్లుతెలిసింది. వీరిపై ఖమ్మం టూ టౌన్ లో కూడా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

## 16న జరిగే ఒకరోజు దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయండి

- కార్మిక వర్గానికి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం పిలుపు




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 4/అక్షరం న్యూస్:** ఫిబ్రవరి 16న జరిగే ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం పాల్గొనాలని విజయవంతం విజయవంతం చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేసే ప్రైవేటైజేషన్ కు వ్యతిరేకంగా,కార్మిక సంఘాలకు,కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సెక్టార్లను ప్రైవేటైజేషన్ చేయుటకు బడా పెట్టుబడి దారి వర్గాలైన ఆదానే అంబానీలకు దేశ పరిశ్రమలను అప్పజెప్పుటకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దారులు తెలిసిందని విషయాన్ని తెలంగాణ సింగరేణి కార్మిక వర్గం గ్రహించాలని వారు తెలిపారు.అదేవిధంగా సింగరేణి కార్మికుల కొంగుబంగారం సింగరేణి పరిశ్రమ లో కాంట్రాక్టర్లను టెండర్లుగా పిలిచి కాంట్రాక్టు ప్రైవేటు జేజేషన్ చేస్తూ కాంట్రాక్టు కార్మికులను బొగ్గుబావులలో దింపి సింగరేణి ఒక్కొక్కటి ప్రవేట్ వాళ్లకు అప్పగించడాన్ని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఖండిస్తూఉంది సంఘటిత కార్మిక వర్గాన్ని విడదీసి పాలిస్తున్న యాజమాన్యం ఈ సమ్మెను ఫెయిల్ చేయుటకు కుట్ర పన్నిన కూడా కార్మిక వర్గం గ్రహించి ఒక రోజు సమ్మెను విజయవంతం చేయుటకు కార్మిక వర్గం వెన్నుదన్నుగా ఉండాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, మిట్టపల్లి కుమారస్వామి ప్రధాన కార్యదర్శి, నీరటీ రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్,ఠాకూర్ జైపాల్ సింగ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,గొల్ల అంజన్న కమిటీ సభ్యులు మాదరబోయిన వెంకటేశం ఆర్ జి త్రీ కార్యదర్శి,చందు పాల్గొని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగినది.

# రారండోయ్ వేడుక చూద్దాం..





- పొంగులేటి ఇంట మరో వివాహ వేడుక...
- ఈనెల 18న ప్రసాద్ రెడ్డి తనయుని రిసెప్షన్ మహోత్సవం..
- కల్లూరు నారాయణపురంలో భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు ముమ్మరం...

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం :తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట మరో వివాహ వేడుకకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహం ఈనెల 14న దుబాయ్ లో జరగనుంది. వివాహానంతరం రిసెప్షన్ వేడుకను ఈనెల 18న కల్లూరు నారాయణపురంలో నిర్వహించేందుకు భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ఎస్ఆర్ హెరిమ్స్ అధినేత శ్రీనివాస రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో ప్రజానీకం తరలొచ్చే అవకాశం ఉన్నందుకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించాలని పొంగులేటి ప్రసాద్ రెడ్డి కోరుతున్నారు.

## రైల్వే ఉద్యోగి కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సహాయం...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 4/అక్షరం న్యూస్:** రైలు కిందపడి ఇటీవలె దుర్మరణం పాలైన రైల్వే ఉద్యోగి పాండు కుటుంబానికి రైల్వే శాఖ నుంచి 25 వేలు,సిసిఎస్ నుంచి మంజూరైన 10వేల రూపాయలను మృతుని భార్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రాజమౌళి, మజ్దూర్ యూనియన్ సెక్రటరీ యుగంధర్ యాదవ్, వైస్ చైర్మన్ భాస్కరరావు,జేఈ సురేష్,సుధాకర్,వంశీ, రమేష్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు...

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ఈవో పి. కిషన్ రావు ఆదివారం పరిశీలించారు. 30 ఏండ్లకు పైగా చరిత్ర కలిగిన ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రానున్నారు. ఈ మేరకు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆయనతో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గుడికందుల రాజు తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు సీనియర్ జర్నలిస్టుకు పరామర్శ..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్):** గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న సీనియర్ జర్నలిస్ట్,టీయుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. ఖమ్మంకు చెందిన ఆయన వారం రోజుల కిందట హైదరాబాద్ సోమాజిగూడలోని యశోదా ఆస్పత్రిలో చేరగా సోమవారం శస్త్రచికిత్స జరిగింది. విషయం తెలియడంతో ఎంపీ రవిచంద్ర ఆదివారం మధ్యాహ్నం ఆస్పత్రికి వెళ్లి రామనారాయణను, కుటుంబ సభ్యులను పరామర్శించారు, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట వ్యాపారవేత్తలు మరికల్ పోత సుధీర్ కుమార్, వేములపల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన దగ్గుల శ్రీనివాసరెడ్డి..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయంలో అనంతు నరసింహారావు, వెంకట్రావమ్మ దంపతుల మనవరాలు, శ్రావణ్ కుమార్, ఇందుమల్లేశ్వరి దంపతుల కుమార్తె ప్రకృతిశ్రీ అన్నప్రాసన్న వేడుక ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, సీనియర్ పాత్రికేయులు గుడిపల్లి నారాయణ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నాయకులు టెంట్ సురేష్, విలేకరులు మెహారాజ్, ఫిరోజ్, స్థానికులు పాల్గొన్నారు.

# సోమవారం గ్రామంలో ధ్వజస్తంభనానికి పూజలు..

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో త్వరలో ఏర్పాటు చేసిన నూతన భక్తాంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి తీసుకొచ్చిన ధ్వజస్తంభాన్ని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. కంటైనర్ లో భారీ ధ్వజస్తంభాన్ని దేవుని విగ్రహాలు గ్రామానికి తీసుకురావడంతో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున ధ్వజస్తంభం తీసుకొచ్చిన కంటైనర్ వద్దకెళ్లి కొత్తగా ఏర్పాటు చేయనున్న ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున హారతులు పట్టారు. ఫిబ్రవరి 19వ తేదీన ఆంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ట, నాగుశిల బొడ్రాయి ప్రతిష్ట, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరగనున్నాయని వైరా పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ఆరోజు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ అర్చకులు మరియు ఆలయ నిర్మాణ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఇంగువ ఆంజనేయ శర్మ, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.







# 24/7 రక్త దాతలు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్ ):** హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో 24/7 రక్త దాతలు" ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని కరీంనగర్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఆర్గనైజేషన్ సభ్యులు నిర్వహించారు.ఈ శిబిర నిర్వహణలో 67 మంది యువకులు రక్తదానాన్ని అందించారని ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపారు.అనంతరం వీరికి పండ్లు జ్యూస్ అందించి వారిని శాలువాతో సత్కరించి రక్తదాన ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ రక్తదాన శిబిరానికి హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సేవా నాయకులు, వివిధ పార్టీల నాయకులు విచ్చేసి" 24 /7 ఆర్గనైజేషన్" సభ్యులను అభినందించారు.ఈ శిబిరాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవి డిజిఓ సందర్శించి ఆర్గనైజేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం ఈ ఆర్గనైజేషన్ సభ్యులను హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన శ్రీ సరస్వతి మేధా అకాడమీ సభ్యులు గాదర్ల కిరణ్ కుమార్, సుంచు రమేష్,కే. కిషన్ కుమార్, గుత్తికొండ వేణుమాధవ్, శివ ప్రసాద్ లు శాలువా, మేమెంటోతో సత్కరించారు. అనంతరం ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే,రక్తదానం అనేది ఒక మనిషికి తిరిగి పునర్జన్మనిస్తుంది" అనే సామెతను ఆధారంగా చేసుకుని సమాజ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆర్గనైజేషన్ సభ్యులు ఇల్లందుల అజయ్, గట్టు సాయి కృష్ణ, పిన్న రమేష్, సామల హరిప్రసాద్, గుగులోత్ రఘుపతి, ఎనగందుల కమల హాసన్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు, పార్టీ నాయకులు, సేవా సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.










# 10 ఏళ్లు గడిచిన అప్పగించని మహిళా భవనం

- అరకొర వసతులతో కాలం వెల్లదిస్తున్న అధికారులు
- విజయ రమణ హాయంలో నిర్మించిన భవనం మళ్ళీ 10 ఏళ్ల తరువాత తనే ఎమ్మెల్యే అయిన మహిళలకు అప్పగించని భవనం

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని మహిళా సమైక్య భవనానికి గత 10 సంవత్సరాల క్రితం అప్పటి.. ప్రస్తుత..ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హయంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో భారత్ నిర్మాణ్ రాజీవ్ గాంధీ సేవా కార్యాలయంలో 2013లో మహిళా సంఘాల అవసరాల కోసం ఎంజి ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు 25 లక్షలతో అటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయం ఇటు ఐకెపి మండల సమైక్య మహిళా భవన్ నిర్మాణం చేశారు. అప్పటినుండి అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన అదేవిధంగా అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన చివరికి మండల పరిషత్ కార్యాలయం ముందు మహిళా సంఘాలు మహిళా అధికారులు ధర్నా కూడా నిర్వహించిన ఫలితం లేకుండా పోయింది.

2008లో అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డి హాయంలో ప్రారంభించిన భవనం అసలే చిన్న భవనంలో మండల సమైక్య మహిళా గ్రూపులో మండలంలోని దాదాపు 994 గ్రూపులు 41 వివో గ్రూపుల అంతేకాకుండా ఐకెపి ద్వారా రైతుల దగ్గర వేలాది కింటల్లా దాన్యం కొనుగోలు పనులు ఈ భవనంలో నే నిర్వహిస్తారు అదేవిధంగా నెలకు నాలుగు సమావేశాలు జరుగుతాయి ఈ సమావేశాలు జరిగిన టైం లో విలువైన కంప్యూటర్లను టేబుల్లను బయట పెట్టి సమావేశ నిర్వహిస్తున్న సంగతి తెలిసింది.మరి ఇంత అవస్థ పడుతున్న ఇప్పటికీ నాయకులు మహిళా భవనాన్ని అప్పగించకపోవడం ఆ మర్మం ఏంటో వారికే తెలియాలి.

విజయ రమణారావు హాయంలో ప్రారంభించిన భవనం పూర్తిచేసి మహిళలకు ఇవ్వకపోవడం మహిళలు అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తామని అనేకసార్లు అప్పటి సీఎం కేసీఆర్ చెప్పిన క్షేత్రస్థాయిలో మాత్రం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కావాలనే ఇబ్బంది పెట్టారని పలు విమర్శలు ఉన్నాయి భవనంలో అరకొర వసతులతో విధులు నిర్వహిస్తున్నామని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచిన చింతకుంట విజయ రమణారావు ఇప్పటికైనా దీనిపై చర్యలు తీసుకొని భవనం మహిళా సంఘాలకు అప్పజెప్పాలని పలువు అధికారులు మహిళా సంఘాల నాయకులు కోరుతున్నారు..

### ఇబ్బందిగా ఉంది..



చిన్న భవనంలో విధులు నిర్వహించడం చాలా ఇబ్బందికరంగా మారింది అప్పటి ఎమ్మెల్యే విజయరమణ రావు హాయంలో నిర్మించిన భవనం ఇప్పటివరకు పూర్తిచేసి మాకు అప్పగించకపోవడం ఇబ్బందిగా ఉందని..మండల సమైక్య భవనానికి అరకొర వసతులు ఉండడం.. విలువైన కంప్యూటర్లు టేబుల్స్ సమావేశం జరుగుతున్నంత సేపు బయట పెట్టడం జరుగుతుందని ఇప్పటికైనా ఎమ్మెల్యే విజయరమణారావు చొరవ తీసుకొని మహిళా భవనాన్ని ఇప్పించాలని కోరుతున్నాం.

- ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ లతా మంగేశ్వరి

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609